RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 288 పేజీలు - 08 శనివారం 12 సెప్టెంబర్ 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక



## రేవంత్ రెడ్డి, పొంగులేటి రాష్ట్రాన్ని దోచేస్తున్నారు

- రేవంత్ రెడ్డి, పొంగులేటి రాష్ట్రాన్ని దోచేస్తున్నారు
- రేవంత్ అధికారంలోకి వచ్చాక పెరిగిన దందాలు
- పరాకాష్ఠకు చేరిన భూ దందాలు, ల్యాండ్ కబ్జాలు
- అస్మదీయులకు దోచిపెట్టడమే పనిగా పెట్టుకున్నారు
- గాంధీల పేరు చెప్పుకుని ఏలుతున్న గజదొంగలు
- రాష్ట్రంలో మరో సమాంతర రెవెన్యూ సామ్రాజ్యం
- సీఎం రేవంత్‌పై కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు
- 22ఏ జాబితా అనేది దురుద్దేశంతో చేసిన దుర్మార్గం
- 'భూ భారతి' పేరుతో ప్రజల భూములకు 'భూ హారతి'
- కేవలం భూములను కాజేయడమే పనిగా పెట్టుకున్నారు
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు ఫైర్
- మంత్రి పొంగులేటి రాజీనామాకు హరీష్ రావు డిమాండ్
- తెలంగాణ భవన్‌లో 22ఏ భూ బాధితులతో సమావేశం

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 11:** తెలంగాణ భవన్‌లో సెక్షన్ 22ఏ భూ బాధితులతో జరిగిన సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. తమ్ముడు.. లెట్స్ డూ కుమ్ముడు అన్న రీతిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మిగతా2లో...

## ఉద్యోగులకు ప్రమాద బీమా

- కోటి రూపాయల బీమా అందిస్తున్నాం
- ఒక్క రూపాయి ప్రీమియం లేకుండానే బీమా
- ఈ బీమాతో 12.91 లక్షల మందికి లబ్ది
- అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి వెల్లడి



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 11:** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ సిబ్బంది సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. శాసన మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధాన మిచ్చారు. రాష్ట్ర ఖజానాపై, ఉద్యోగుల వేతనాలపై రూపాయి భారం పడకుండా, మానవీయ కోణంలో దేశంలోనే తొలిసారిగా రూ. కోటి దాకా ఉచిత ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించినట్లు ఆయన స్పష్టం చేశారు. ఉద్యోగికి అనుకోకుండా ఏదైనా ప్రమాదం జరిగి మరణిస్తే వారి కుటుంబం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో పడుతుంది. అటువంటి కుటుంబాలకు జీవితకాల భరోసా కల్పించాలనే ఆలోచనతోనే ఈ పథకాన్ని తీసుకొచ్చాం" అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ప్రభుత్వం ప్రతి నెలా బ్యాంకుల ద్వారా జీతాలు చెల్లిస్తుందని, బ్యాంకర్లతో చర్చించి వారి వ్యాపార అభివృద్ధికి అనుగుణంగా ఇన్సూరెన్స్ కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకున్నామని వెల్లడించారు. అందుకోసమే ప్రభుత్వం 16 ప్రముఖ బ్యాంకులతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుందని, ఈ మేరకు ఆర్థిక శాఖ జీవో నంబర్ 77ను జారీ చేసిందని వివరించారు.

మిగతా2లో...



## వికృత రూపాలతో పోటీతత్వం

- రష్యా అధ్యక్షుడు పుతిన్
- స్థానిక కరెన్సీల్లో వాణిజ్యం పెరగాలి : పెజెష్కియాన్
- ఆర్థిక వారధులను నిర్మిస్తున్న భారత్: బ్రిక్స్ బిజినెస్ ఫోరం సమావేశాల్లో ప్రధాని మోడీ

**తొలి అక్షరం/న్యూఢిల్లీ ,సెప్టెంబర్ 11:** 20వ శతాబ్దం చివరి వరకు అగ్ర స్థానాల్లో వున్న దేశాల స్థానే కొత్తగా ఆవిర్భవిస్తున్న ఆర్థిక వ్యవస్థలు వచ్చి చేరుతున్నాయని రష్యా అధ్యక్షుడు పుతిన్ చెప్పారు. ఈ పోటీ ఇప్పుడు వికృత రూపాలను అంటే సైనిక దాడులు, ఆంక్షల బెదరింపులు వంటి రూపాలను సంతరిం చుకుం టోందని వ్యాఖ్యానించారు. మిగతా2లో...

## అనలాగ్ పనీర్‌పై నిషేధం

నాన్-డెయిరీ పనీర్‌పై ఏడాది పాటు నిషేధం: టీజీసేఫ్ కీలక నిర్ణయం



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 11:** ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలోఉంచుకుని తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో విచ్చలవిడిగా చెలామణి అవుతున్న నకిలీ, కృత్రిమ పనీర్‌పై తెలంగాణ సేఫ్టీ ఆఫ్ ఫుడ్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఉక్కుపాదం మోపింది. తెలంగాణ వ్యాప్తంగా నాన్-డెయిరీ, అనలాగ్, ఆర్టిఫిషియల్ పనీర్ తయారీ, విక్రయాలపై ఏడాది పాటు పూర్తి నిషేధం విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. పనీర్ పేరుతో అనలాగ్ లేదా నాన్-డెయిరీ పదార్థాలను తయారు చేయడం, ప్రాసెసింగ్, ప్యాకింగ్, నిల్వ చేయడం, పంపిణీ, రవాణా, విక్రయించడంపై రాష్ట్రవ్యాప్తంగా కఠిన నిషేధం అమలులో ఉంటుందని అధికారులు మిగతా2లో...

## రైతులు కోరుకున్న పనిముట్లే అందిస్తున్నాం

- సబ్సిడీ సొమ్ము నేరుగా వారి ఖాతాల్లోకే బదిలీ : మండలిలో మంత్రి తుమ్మల



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 11:** రైతులు తమకు అవసరమైన వ్యవసాయ పనిముట్లను, తమకు నచ్చిన కంపెనీ నుంచి కొనుగోలు చేసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం యాంత్రీకరణ పథకాన్ని అమలు చేస్తోందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు తెలిపారు. శాసనమండలిలో శుక్రవారం ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధాన మిచ్చారు. తయారీదారులు, సరఫరాదారులు అందించే ఉత్పత్తులను ఫార్మ్ మెషినరీ ట్రైనింగ్ అండ్ టెస్టింగ్ ఇన్‌స్టిట్యూట్ లేదా కేంద్ర వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన సంస్థల వద్ద పరీక్షించిన మిగతా2లో...



## నాణ్యమైన విద్యే లక్ష్యం

- 'జెన్ ఆల్ఫా, జెన్ బీటా'కు సరిపడా విద్యా విధానం
- ప్రపంచంలోనే బెస్ట్ ప్రాక్టీసెస్ ను తీసుకొస్తున్నాం
- సలహాలు, సూచనలిస్తే స్వీకరిస్తాం
- ప్రభుత్వ పాఠశాలల్లో పెరిగిన విద్యార్థుల సంఖ్య
- అదే విద్యాశాఖ మంత్రిగా నా పనితీరుకు నిదర్శనం : విద్యా వ్యవస్థలో సంస్కరణలపై స్వల్పకాలిక చర్చలో సీఎం రేవంత్ రెడ్డి

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 11:** జెన్ ఆల్ఫా, జెన్ బీటా తరాలను కూడా దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలో సరికొత్త విద్యా విధానాన్ని రూపొంది స్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. మిగతా2లో...

## ఆర్మీ రిటైర్డ్ హవల్దారే నిందితుడు

వీడిన ఆర్మీ ఆయుధాల చోరీ మిస్టరీ

ఆయుధాలను స్వాధీనం చేసుకుని దర్యాప్తు చేస్తున్నాం : వివరాలు వెల్లడించిన డీజీపీ సీవీ ఆనంద్



2లో

## వీఆర్ఏ కుటుంబాలకు న్యాయం చేస్తాం

- వీఆర్ఏ కుటుంబాలకు న్యాయం చేస్తాం :రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



2లో

## చెరువుల హద్దులకు రక్షణ కవచం

నెల్లికల్ ఎత్తిపోతల పథకం నుంచి ప్రారంభం

వచ్చే ఏడాది డిసెంబర్ నాటికి పూర్తి

24 వేల ఎకరాల ఆయకట్టుకు జలాలు :శాసనమండలిలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 11:** చెరువుల పూర్తి నీటిమట్టం ఫుల్ ట్యాంక్ లెవల్ (ఎఫ్‌టీఎల్) హద్దులను ఎట్టి పరిస్థితుల్లోనూ కాపాడుతామని, జలవనరుల ఆక్రమణలను ఉపేక్షించబోమని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. శుక్రవారం శాసనమండలిలో పలువురు సభ్యులు అడిగిన వివిధ ప్రశ్నలకు ఆయన ఆయన సమాధాన మిచ్చారు. రాష్ట్రం ఏర్పడే నాటికి 2,150గా ఉన్న మత్స్య సహకార సంఘాల సంఖ్య ఆరు వేలకుపైగా పెరిగాయని చెప్పారు. వాటిలో సభ్యత్వం 6.5 లక్షలకు చేరిందన్నారు.

మిగతా2లో...



## రామగుండం బీపీఎల్ భూములను వెనక్కి తీసుకుంటాం

- 1800 ఎకరాల స్వాధీనానికి ప్రయత్నాలు : మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 11:** రామగుండంలో బీపీఎల్ కు ఇచ్చిన 1800 ఎకరాలను తిరిగి తీసుకుంటామని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. శుక్రవారం శాసనసభలో పలువురు సభ్యులు మిగతా2లో...

# ఉద్యోగులకు ప్రమాద బీమా

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యోగికి అనుకోకుండా ఏదైనా ప్రమాదం జరిగి మరణిస్తే వారి కుటుంబం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో పడుతుంది. అటువంటి కుటుంబాలకు జీవితకాల భరోసా కల్పించాలనే ఆలోచనతోనే ఈ పథకాన్ని తీసుకొచ్చాం" అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ప్రభుత్వం ప్రతి నెలా బ్యాంకుల ద్వారా జీతాలు చెల్లిస్తుందని, బ్యాంకర్లతో చర్చించి వారి వ్యాపార అభివృద్ధికి అనుగుణంగా ఇన్సూరెన్స్ కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకున్నామని వెల్లడించారు. అందుకోసమే ప్రభుత్వం 16 ప్రముఖ బ్యాంకులతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుందని, ఈ మేరకు ఆర్థిక శాఖ జీవో నంబర్ 77ను జారీ చేసిందని వివరించారు. ఈ పథకం ద్వారా ఇప్పటికే 89 ఉద్యోగ కుటుంబాలకు ప్రమాద బీమా పరిహారాన్ని అందించినట్లు డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు. ఇందులో సింగరేణిలో 50, విద్యుత్ శాఖ ఉద్యోగులు 15, వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులు 24 మంది ఉన్నారన్నారు. శాలరీ, పెన్షన్ అకౌంట్ ప్యాకేజీల ఆధారంగా బీమా ప్రయోజనాలు వర్తిస్తాయని తెలిపారు. ప్రమాదవశాత్తు మరణం, శాశ్వత వైకల్యం సంభవిస్తే ఉచిత బీమా వర్తిస్తుందన్నారు. అంతేకాకుండా విమాన ప్రమాదంలో మరణిస్తే రూ. 2.20 కోట్ల నుంచి రూ. 3 కోట్ల వరకు కవరేజ్ లభిస్తుందని, సాధారణ ప్రమాద మరణానికి కూడా కొన్ని కేటగిరీల్లో రూ. 1.50 కోట్ల కంటే ఎక్కువ బీమా అందుతుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో మొత్తం 12,91,046 మంది ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల వ్యవస్థకు ఉచిత బీమా వర్తిస్తుందని వెల్లడించారు. ఇందులో 5,18,293 మంది రెగ్యులర్ ప్రభుత్వ సిబ్బంది ఉన్నారన్నారు. అలాగే 5,00,158 మంది తాత్కాలిక సిబ్బంది , 2,72,615 మంది పెన్షనర్లు కవర్ అవుతారని వివరించారు. ఈ పథకాన్ని మొదటిగా ఫిబ్రవరి 2024లో సింగరేణి ఉద్యోగులకు, ఆ తర్వాత జూన్ 2024 నుంచి విద్యుత్ శాఖ సిబ్బందికి ప్రారంభించి, ప్రస్తుతం రాష్ట్రంలోని కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులతో పాటు అందరికీ వర్తింపజేశామని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. ఈ మేరకు అన్ని శాఖల అధిపతులకు, కార్యదర్శులకు కూడా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని సభలో తెలిపారు.

# రేవంత్ రెడ్డి, పొంగులేటి రాష్ట్రాన్ని దోచేస్తున్నారు

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెట్టాపట్టాల్‌వేసుకుని రాష్ట్రాన్ని దోచేసుకుంటున్నారని ఆరోపించారు. కొండల్, తొండల్, అనకొండల్ అంటూ రేవంత్ రెడ్డి సోదరుడు అనుముల కొండల్ రెడ్డి, పొంగులేటి వర్గీయులను ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో భూ దందాలు, ల్యాండ్ కబ్జాలు పరాకాష్ఠకు చేరాయని, అస్మదీయులకు దోచిపెట్టడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో అధికారికంగా ఒక రెవెన్యూ వ్యవస్థ ఉంటే.. తెరవెనుక అదృశ్య శక్తులతో కూడిన మరో సమాంతర రెవెన్యూ సామ్రాజ్యం నడుస్తోందని కేటీఆర్ సంచలన ఆరోపణ చేశారు. ఫైళ్లు ఎవరి ఆదేశాల మేరకు కదులుతున్నాయో, అసైన్డ్ భూములు ఎవరి జేబుల్లోకి వెళ్తున్నాయో అర్థం కాని పరిస్థితి ఏర్పడిందన్నారు. లగచర్లలో తమ అల్లుడికి భూములు కట్టబెట్టడానికి గిరిజనుల పొలాలను గుంజుకున్నారని, హైదరాబాద్ చుట్టూ ఉన్న రూ. వేల కోట్ల విలువైన 10 వేల ఎకరాల భూములపై సీఎం రేవంత్ రెడ్డి కన్ను పడిందని విమర్శించారు. మూసీ ముసుగులోనూ, ఫ్యూచర్ సిటీ పేరుతోనూ పెద్ద ఎత్తున రియల్ దందాకు తెరలేపారని దుయ్యబట్టారు. కేసీఆర్ హయాంలో కొంగరకలాన్‌కు ఫాక్స్‌కాన్ వంటి దిగ్గజ కంపెనీ తెచ్చి ప్రాంతపు రూపురేఖలు మార్చితే, రేవంత్ రెడ్డి మాత్రం రూ. 200 కోట్ల విలువైన భూమిని తన తమ్ముడికి చెందిన కంపెనీకి కేవలం రూ. 7 కోట్లకే అడ్డికి పావుశేరు లెక్కన కట్టబెట్టారని కేటీఆర్ ఆరోపించారు. రూ. 1,000 కోట్ల మాయాజాలానికి తెరతీసి కొంగరకలాన్ భూములను కాజేసే కుట్ర జరుగుతోందన్నారు. భూములు ఇచ్చేందుకు నిరాకరించిన సామాన్యుల స్థలాలను ఉద్దేశపూర్వకంగానే నిషేధిత జాబితా అయిన 22ఏ కింద పెట్టి వేధిస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ రాకముందు రియల్ ఎస్టేట్ రంగానికి ఎలాంటి భరోసా లేదని, కానీ కేసీఆర్ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే నీరు, విద్యుత్ సమస్యలను తీర్చి భూముల విలువను ఊహించని స్థాయికి తీసుకెళ్లారని కేటీఆర్ గుర్తుచేశారు. ఒకప్పుడు ఎకరం రూ. 5 లక్షలు ఉన్న భూమి కేసీఆర్ హయాంలో రూ. 50 లక్షలకు పెరిగిందని, దీంతో ప్రజలు భూమిపై పెట్టుబడులు పెట్టేందుకు ధైర్యంగా ముందుకు వచ్చారని తెలిపారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో భూమి కనిపిస్తే బుక్క పెట్టు.. జాగా కనిపిస్తే పాగా వేయ్ అనే చందంగా దందాలు నడుస్తున్నాయని విమర్శించారు. గాంధీల పేరు చెప్పుకుని రాష్ట్రాన్ని ఏలుతున్న లీడర్లు గజదొంగల్లా మారారని ఆరోపించారు. గతంలో ధరణి పోర్టల్‌లో బయోమెట్రిక్ వేలిముద్ర పడితే తప్ప అంగుళం భూమి కూడా మారేది కాదని, కానీ నేటి కాంగ్రెస్ భూభారతి అవతారంలో భూముల గోల్‌మాల్‌ను యథేచ్ఛగా నడిపిస్తున్నారని ధ్వజమెత్తారు. సెక్షన్ 22ఏ ఆధారంగా ఓ ముఠాను ఏర్పాటు చేసుకుని అమాయక ప్రజల ఆస్తులను గుంజుకుంటున్న ఈ కుంభకోణంపై ప్రభుత్వం తక్షణమే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బాధితుల తరఫున బీఆర్ఎస్ పోరాడుతుందని, ప్రభుత్వం చేస్తున్న ఈ అక్రమాలపై న్యాయపరంగా, ప్రజాక్షేత్రంలోనూ నిలదీస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణలో తీవ్ర చర్చనీయాంశంగా మారిన నిషేధిత భూముల జాబితా (22ఏ) వివాదంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వం మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 22ఏ జాబితాలో ప్రజల భూములను చేర్చడం కేవలం సాంకేతిక పొరపాటు కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే దురుద్దేశంతో చేసిన పెద్ద దుర్మార్గమని ఆయన ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 30 వేల ఎకరాల పాలిటెక్నిక్ కళాశాలల భూములపై ప్రభుత్వం కన్నేశందని ఆరోపించారు. భూ సమస్యల పరిష్కారం కోసం ఫోన్ చేస్తే చాలంటూ ప్రచారం చేసుకున్నారని, కానీ బాధితులు నేరుగా వెళ్లి రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసినా ఎలాంటి న్యాయం జరగడం లేదని విమర్శించారు.

# నాణ్యమైన విద్యే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

ఆ వ్యవస్థలోకి ప్రపంచంలోనే బెస్ట్ ప్రాక్టీసెస్ ను తీసుకొస్తున్నామని ఆయన చెప్పారు. శుక్రవారం శాసన సభలో విద్యా వ్యవస్థలో సంస్కరణలపై నిర్వహించిన స్వల్పకాలిక చర్చలో సీఎం మాట్లాడారు. తెలంగాణ విద్యా విధానంపై సభలో చర్చ జరగడం ఒక శుభ పరిణామమని అన్నారు. చర్చ సందర్భంగా సభ్యుల నుంచి వచ్చే సూచనలపై సమీక్షించి తగిన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని హామీ ఇచ్చారు. దేశ తొలి ప్రధాని నెహ్రూ ఎడ్యుకేషన్, ఇరిగేషన్ రెండు అంశాలను ప్రాధాన్యతగా తీసుకున్నారని గుర్తు చేశారు. దేశంలోని ఏ విద్యా సంస్థ అయినా నెహ్రూ వేసిన పునాదులపైనే నిర్మితమైందని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న చాలా యూనివర్సిటీలు ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన వేనని తెలిపారు. విద్య ఒక్కటే ప్రజల జీవితాల్లో వెలుగును తీసుకొస్తుందన్న విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన సీపెక్ సర్వేలో సామాజిక వెనుకబాటుకు ఆస్తులు, అంతస్తులు కాకుండా విద్య లేకపోవడమే కారణమని తేలిందని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి తెలిపారు.

ప్రపంచంతో పోటీ పడాలంటే విద్యా విధానంలో తీసుకు రావాల్సిన అంశంపై చర్చించాల్సిన అవసరం ఉందని అభి ప్రాయపడ్డారు. ఆ దిశగా విద్యా కమిషన్ ఏర్పాటు చేశామనీ, ఆ కమిషన్ ఇచ్చిన నివేదికను పరిశీలించినట్టు తెలిపారు.

అనంతరం కె. కేశవరావు నేతృత్వం లో కమిటీని ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఆ కమిటీకి సభ్యులు సలహాలు, సూచనలు అందిస్తే ప్రభుత్వం స్వీకరించేందుకు సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. విద్య కోసం బడ్జెట్ ను 15 శాతానికి పెంచడమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. 2023-24 బడ్జెట్ లో బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యాశాఖ కు రూ.19,093 కోట్లు కేటాయిస్తే, తమ ప్రభుత్వం 2024-25 బడ్జెట్ లో రూ.21,292 కోట్లు కేటాయించిందని గుర్తుచేశారు. దానిని 2025-26 బడ్జెట్ లో రూ.23,108 కోట్లకు, 2026-27 బడ్జెట్ లో రూ. 26,647 కోట్లకు పెంచినట్టు తెలిపారు. కేవలం మూడేండ్లలో విద్యా శాఖ బడ్జెట్ ను రూ.7,554 కోట్లకు పెంచామని వివరించారు. విద్యా శాఖకు పూర్తి స్థాయి మంత్రి లేరని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి విమర్శించడాన్ని ప్రస్తావిస్తూ, ముఖ్య మంత్రి ఆ శాఖను నిర్వహిస్తున్నా రంటే అది అత్యంత ప్రధాన మైనదని అర్థమని సీఎం తెలిపారు. ముఖ్య మంత్రిగా తాను విద్యపై సమీక్షిస్తే ఆ సమీక్షలో మొత్తం వ్యవస్థ ఉంటుందని చెప్పారు. ఆ మాత్రం తేడా కూడా సభ్యునికి తెలియకపోవడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. తనకు విద్యా శాఖపై ఒక ప్యాషన్ ఉందని తెలిపారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లో నే ఉందని, తలరాతలు మార్చేది విద్యా అని నమ్మి విద్యా శాఖ తన దగ్గర పెట్టుకున్నానని వివరణ ఇచ్చారు. ప్రపంచంలోనే బెస్ట్ ప్రాక్టీసెస్ ను తీసుకొచ్చే క్రమంలో కొన్ని నిర్ణయాలు చేసినప్పుడు కొన్ని వివాదాలు తలెత్తుతాయంటూ, అలాంటిదే పాలిటెక్నిక్ కాలేజీలకు సంబంధించిన జీవో ఎంఎస్ నెం.97 అని సీఎం ఉదహరించారు.

# చెరువుల హద్దులకు రక్షణ కవచం

(మొదటి పేజీ తరువాయి)

అన్ని చెరువులకు పరిరక్షణ కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే సుమారు 44 వేల చెరువులకు జియో ట్యాగింగ్ పూర్తయిందని మంత్రి తెలిపారు. నల్లగొండ జిల్లాలోని నెల్లికల్ ఎత్తిపోతల పథకాన్ని 2027 డిసెంబర్ నాటికి సంపూర్ణంగా పూర్తి చేసి, సుమారు 24 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందిస్తామని మంత్రి తెలిపారు. తొలి దశలో వచ్చే ఏడాది జూన్ నాటికి 7,800 ఎకరాలకు, మిగిలిన సుమారు 16 వేల ఎకరాలకు డిసెంబర్ నాటికి నీరందిస్తామని ప్రకటించారు. గత ప్రభుత్వం ఈ ప్రాజెక్టు కోసం రూ.25.42 కోట్లు మాత్రమే విడుదల చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే రూ.310.681 కోట్లు విడుదల చేసిందని తెలిపారు. మంత్రిగా తాను రెండు సార్లు ప్రాజెక్టు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించానని చెప్పారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రస్తుతం అందిస్తున్న బియ్యం, గోధుమలు, చక్కెరతోపాటు మరికొన్ని నిత్యావసర సరుకులను పంపిణీ చేసే ప్రతిపాదనను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తోందని మంత్రి వెల్లడించారు.

# వికృత రూపాలతో పోటీతత్వం

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తుతం ప్రపంచంలో నిర్మాణాత్మకమైన, వ్యవస్థా గతమైన మార్పులకు లోనవుతోందని పుతిన్ అన్నారు. 20వ శతాబ్దం ద్వితీయా ర్థంలో ఆర్థిక అభివృద్ధికి అగ్రగామిగా నిలిచిన దేశాల స్థానే క్రమేపీ నూతన అభివృద్ధి చోదక శక్తులు ఆక్రమిస్తున్నాయని పుతిన్ పేర్కొన్నారు. అయితే ఈ దేశాలు ఇంకా బాగా అభివృద్ధి చెందిన మౌలిక సదుపాయాలను, సాంకేతికతను, శాస్త్రీయ అవకాశాలను కలిగివున్నాయనే వాస్తవాన్ని మనం గుర్తించాలన్నారు. మానవాళి స్వభావం, ఆర్థిక వ్యవస్థ రెండూ మార్పు చెందుతునే వుంటా యన్నారు. ఈ మార్పుతో పాటూ రష్యాకు చెందిన పశ్చిమ దేశాల పోటీదారులు తమ పూర్వపు పోటీ తత్వాన్ని తిరిగి సముపార్జించుకునేందుకు శాయశక్తులా పనిచేస్తున్నారని పుతిన్ పేర్కొన్నారు. అయితే ఈ పోటీతత్వం అనేది చాలాసార్లు వికృత చేష్టలతో ముడిపడి వుంటుందన్నారు. భౌతిక దాడులకు దిగడం, చమురు పైప్‌లైన్లు ధ్వంసం చేయడం, అంతర్జాతీయ రవాణా కారిడార్లను అడ్డుకోవడం, సముద్రపు నౌకలను స్వాధీనం చేసుకోవడం, అక్రమంగా ఇతరత్రా ఆంక్షలు విధించడం వంటి చర్యలకు దిగుతూంటారని అన్నారు. **స్థానిక కరెన్సీల్లో వాణిజ్యం పెరగాలి : పెజెష్కియాన్** అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ కేవలం కొన్ని దేశాలపైనే ఆధారపడడం వల్ల ఎదురయ్యే ముప్పులు, ప్రమాదాల గురించి ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ ప్రముఖంగా పేర్కొన్నారు. స్థానిక కరెన్సీల్లో బ్రిక్స్ దేశాల మధ్య వాణిజ్యం పెరగాలని పిలుపిచ్చారు. ఆర్థిక భద్రతను దేశ, ప్రాంతీయ భద్రత నుండి ఎలా వేరుచేయలేమో తమ దేశంపై అమెరికా, ఇజ్రాయిల్ జరిపిన దాడులు రుజువు చేశాయని అన్నారు. రాజకీయంగా ఒత్తిడి తీసుకురావడానికి ఆర్థిక సాధనాలను ఉపయోగించడం పెరిగిందని అన్నారు. ఈనాడు ప్రపంచం ఎదుర్కొంటున్న ఈ సవాళ్ళకు బ్రిక్స్ దేశాల స్పందన ఎలా వుండబోతోందో చెప్పాలని ఆయన అక్కడ వున్న నేతలను ఉద్దేశించి ప్రశ్నించారు. ఒక ఆర్థిక సాధనంపై లేదా సాంకేతికతపై గుత్తాధిపత్యాన్ని ప్రదర్శించడం ద్వారా ఏ దేశమూ మరో దేశం యొక్క చట్టబద్ధమైన వాణిజ్యాన్ని దెబ్బతీయలేని వాతావరణాన్ని బ్రిక్స్ సృష్టించాలని ఆయన కోరారు.

# అనలాగ్ పనీర్‌పై నిషేధం

(మొదటి పేజీ తరువాయి)

స్పష్టం చేశారు. పాలతో కాకుండా రసాయనాలు,వెజిటబుల్ ఆయిల్స్, ఇతర కృత్రిమ పదార్థాలతో చేసే అనలాగ్ పనీర్ ప్రజారోగ్యానికి తీవ్ర హాని కలిగిస్తుండటంతో ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు స్పష్టం చేశారు. ఈ నిషేధాజ్ఞలు 2026 సెప్టెంబర్ 10 నుంచి తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి వచ్చాయని టీజీ సేఫ్ ప్రకటించింది. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ యాక్ట్-2006 లోని సెక్షన్ 30(2)(ఏ) కింద ఆధారాలు లభించినట్లు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించి నకిలీ, అనలాగ్ పనీర్‌ను విక్రయించినా, నిల్వ చేసినా ఆహార భద్రత చట్టం కింద కఠిన చర్యలు తప్పవని టీజీ సేఫ్ అధికారులు హెచ్చరించారు.

# ఆర్మీ రిటైర్డ్ హవల్దారే నిందితుడు

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 11:**దేశంలోనే సంచలనం రేపిన మద్రాస్ ఆర్మీ రెజిమెంట్ లోని ఆయుధాగారం నుంచి భారీ ఎత్తున ఆయుధాల చోరీ మిస్టరీని రాష్ట్ర పోలీసులు ఛేదించారు. చోరీకి పాల్పడ్డ ఆర్మీ రిటైర్డ్ హవల్దార్‌ను అరెస్ట్ చేయడంతో పాటు చోరీ అయిన ఆయుధాలను స్వాధీన పర్చుకున్నారు. రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ శుక్రవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. 'బొల్లారంలోని మద్రాస్ రెజిమెంట్‌లో హవల్దారుగా పనిచేసిన ఉప్పుతోళ్ళ మల్లేష్ ఈ ఏడాది జూన్ నెలలో రిటైర్డ్ అయ్యారు. ప్రవర్తన సరిగా లేకపోవడంతో పాటు అనారోగ్య కారణాల వల్ల ఉన్నతాధికారులు ఆయనను ఉద్యోగం నుంచి తొలగించారు. మద్రాస్ రెజిమెంట్ ఆయుధాగారాల నుంచి 7 పిస్టళ్లు , 4 ఏకే 47, ఇన్సాస్, మందుగుండు సామాగ్రి చోరీ జరిగిందని ఆగస్టు 30న ఆర్మీ అధికారులు ఫిర్యాదు చేయడంతో కేసును నమోదు చేసుకొని దర్యాప్తును ప్రారంభించాం. సమస్య తీవ్రత దృష్ట్యా రాష్ట్ర పోలీసులతో పాటు ఆర్మీ ఇంటెలిజెన్స్ అధికారులు, ఎన్ఐఏ అధికారులు రంగంలోకి దిగి దర్యాప్తును ప్రారంభించారు. రాష్ట్ర పోలీసు దర్యాప్తు బృందాలు బొల్లారంలోని ఘటనా స్థలాన్ని సందర్శించి అన్ని కోణాల్లో విచారణ ప్రారంభించాయి. ఆయుధాగార ఇన్‌చార్జీలు వినోద్ నాయర్, మధు నాయర్లతో పాటు సెక్యూరిటీ గాడ్స్, ఆ ప్రాంత పర్యవేక్షక ఆర్మీ అధికారులను ప్రశ్నించారు. ఆ సమయంలోనే వచ్చిన సమాచారం మేరకు జూన్ లో రిటైర్డ్ అయిన హవల్దార్ మల్లేష్ కదలికలపై దృష్టి సారించాం. మా దగ్గర ఉన్న ఆధారాలతో నిందితుడి కదలికల గురించి ప్రశ్నించాం. వాస్తవాలు చెప్పకుండా అతడు దాచిపెట్టాడు. తొలుత విచారణ కోసం మేం పిలిస్తే రాలేదు. ఫోన్ కాల్ లిస్ట్, వాట్సప్ చాటింగ్‌లు డిలీట్ అయ్యాయి. ఆ తర్వాత మల్లేశ్‌ను ప్రశ్నిస్తున్నప్పుడు ఆయన ముఖంలో చెమటలు పట్టి భయం కనిపించింది. కేసు తీవ్రతను ఆయన భార్యకు వివరించాం. ఆమె గట్టిగా ప్రశ్నించడంతో నిందితుడు నిజం అంగీకరించాడు. చోరీ చేసిన ఆయుధాలను నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలంలోని స్వగ్రామానికి తీసుకెళ్లి గుంతతీసి పాతిపెట్టాడు. నిందితుడు ఇచ్చిన సమాచారం మేరకు వాటిని స్వాధీనం చేసుకున్నాం" అని డీజీపీ వివరించారు.

# వీఆర్ఏ కుటుంబాలకు న్యాయం చేస్తాం

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 11:** రాష్ట్రంలో 61 సంవత్సరాలు నిండిన వీఆర్ఏ వారసులకు న్యాయం చేస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం శాసనమండలిలో సీపీఐ సభ్యులు నెల్లికంటి సత్యం అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. జీవో నెంబర్ 81 ప్రకారం మిగిలిన 3,797 మంది వీఆర్ఏ వారసులను ఉద్యోగంలోకి తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. కొన్ని న్యాయపరమైన చిక్కులు, ఇతర సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నామని సభకు వివరించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా రాష్ట్రంలోని నిరుపేద కుటుంబాలకు నీడ కల్పిస్తున్నట్టు పొంగులేటి తెలిపారు. కాంగ్రెస్ సభ్యులు మహేశ్‌కుమార్ గౌడ్ అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ రాష్ట్రంలోని రూరల్ ఏరియాల్లో ఇందిరమ్మ ఇండ్ల పథకం ఫేజ్-1 కింద 4.5 లక్షలు, ఫేజ్-2 కింద 2.5 లక్షలు మంజూరు చేసినట్టు సభకు తెలిపారు. ప్రతి నియోజక వర్గానికి రెండు విడతల్లో 5,500 ఇండ్లను అందించ నున్నట్టు తెలిపారు. అర్బన్ ఏరియాల్లో మొదటి సారీగా హైదరాబాద్‌లో లక్ష ఇండ్లను టవర్ల రూపంలో నిర్మించనున్నట్టు వెల్లడించారు. త్వరలో కరీంనగర్, వరంగల్, ఖమ్మం మొదలగు కార్పొరేషన్లలో ఈ పథకాన్ని వర్తింప జేయనున్నట్టు తెలిపారు. దేశంలోని అనేక రాష్ట్రాలకు ఇండ్ల పథకాలకు ఆర్థిక సాయం అందిస్తున్న కేంద్రం తెలంగాణకు మాత్రం మొండి చేయి చూపించిందని విమర్శించారు.

# రామగుండం బీపీఎల్ భూములను వెనక్కి తీసుకుంటాం

(మొదటి పేజీ తరువాయి)

అడిగిన వివిధ ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా బీపీఎల్ భూములపై కోర్టులో కేసు నడుస్తోందని తెలిపారు. ఈ భూములను తిరిగి స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ఫ్యూచర్ సిటీని గ్లోబల్ సిటీగా మార్చుతామన్నారు. హైదరబాద్- బెంగళూరు హైవేని డిఫెన్స్ కారిడార్‌గా మార్చనున్నట్టు వెల్లడించారు. రైజింగ్ తెలంగాణలో వరంగల్‌కు ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు. ఎన్‌హెచ్ 163 ఇండస్ట్రియల్ కారిడార్‌పై తమ దృష్టి ఉందన్నారు. దావోస్‌లో రూ.2 లక్షల కోట్ల విలువ చేసే ఏడు ఎంఒయులు జరిగాయనీ, రైజింగ్ సమ్మిట్‌లో రూ.3.82 లక్షల కోట్ల పెట్టుబడి ఒప్పందాలు నమోదయ్యాయని వివరించారు. మొత్తంగా రూ.5.8 లక్షల కోట్ల పెట్టుబడులకు పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చారనీ, అయితే వారి ఫైనాన్సియల్ క్లోజర్‌తో ఈ పెట్టుబడులు ముడిపడి ఉంటాయని తెలిపారు.

# రైతులు కోరుకున్న పనిముట్లే అందిస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

తర్వాతే రైతులకు సరఫరా చేస్తున్నామని తెలిపారు. యాంత్రీకరణ పథకం కింద రైతులకు అందించే పరికరాలు వారు కోరుకున్న విధంగా లభించడం లేదనీ, సబ్సిడీపై అందించే యంత్రాలకు, మార్కెట్లో లభించే యంత్రాలకు తేడా ఉంటుందని ఎమ్మెల్సీ సత్యం ప్రస్తావించారు. సబ్సిడీ పరికరాలకు ఇచ్చే కొటేషన్ ధరలు, మార్కెట్ ధరల మధ్య వ్యత్యాసం ఉంటోందని పేర్కొన్నారు. డిమాండ్ ఉన్న యంత్రాలను ఎక్కువగా అందించాలని, డ్రోన్లను కూడా అధిక సంఖ్యలో అందించాలని కోరారు. దీనిపై మంత్రి తుమ్మల స్పందిస్తూ, ఎమ్మెల్సీ ప్రస్తావించిన అంశాలు గతంలో ఉన్న పరిస్థితులకు సంబంధించినవనీ, ప్రస్తుతం ఆ విధానం లేదని స్పష్టం చేశారు. రైతులు తమకు నచ్చిన పనిముట్టును, తమకు నచ్చిన కంపెనీ నుంచి కొనుగోలు చేసుకునే విధంగా ప్రస్తుత యాంత్రీకరణ విధానాన్ని రూపొందించామని తెలిపారు. రైతులు కోరుకునే విధంగా వ్యవసాయ పనిముట్లు అందుబాటులో ఉండేలా ఎంప్యానెల్‌మెంట్ కమిటీలో వారికి కూడా భాగస్వామ్యం కల్పించినట్టు తెలిపారు. రైతులకు అందాల్సిన సబ్సిడీ మొత్తాన్ని నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోనే జమ చేస్తున్నామని చెప్పారు. **ఇమామ్‌ల వేతనం పెంపు పరిశీలనలో ఉంది.... : ?మైనార్టీ శాఖ మంత్రి అజారుద్దీన్** ఇమామ్, మౌజమ్‌ల గౌరవ వేతనం పెంపు పరిశీలనలో ఉందని మైనార్టీ శాఖ మంత్రి మహ్మద్ అజారుద్దీన్ తెలిపారు. శాసనమండలిలో శుక్రవారం ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. ప్రస్తుతం వారి గౌరవ వేతనం రూ.5 వేలుగా ఉందని తెలిపారు. గౌరవ వేతనం అందని ఇమామ్, మౌజమ్‌లకు సంబంధించి సమాచారాన్ని ఇస్తే వారికి కూడా అందజేస్తామని పేర్కొన్నారు.

# ఇఎల్‌వి భాస్కర్ సేవా దృక్పథానికి మరో నిదర్శనం

**నిరుద్యోగ యువతకు అండగా**
**సెప్టెంబర్ 19న చౌటుప్పల్‌లో**
**ఉద్యోగ మహామేళా..**
**ఒకే వేదికపై 70కి పైగా సంస్థలు**



**తొలి అక్షరం/చౌటుప్పల్: సెప్టెంబర్ 11:** నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే సంకల్పంతో నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఇఎల్‌వి భాస్కర్ మరో కీలక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి వారి కుటుంబాల్లో వెలుగులు నింపాలనే లక్ష్యంతో ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 19న ఉద్యోగ మహామేళా నిర్వహించనున్నారు.యువతకు విద్య, ఉపాధి, ఆరోగ్యం వంటి రంగాల్లో అండగా నిలుస్తున్న డా.ఇ ఎల్ వి భాస్కర్, ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు ఒకే వేదికపై అనేక అవకాశాలు అందించేందుకు ఈ మహామేళాను ఏర్పాటు చేస్తున్నారు. 70కి పైగా ప్రముఖ సంస్థల ప్రతినిధులు పాల్గొని అర్హత కలిగిన అభ్యర్థులను ఎంపిక చేయనున్నారు.పదో తరగతి, ఇంటర్మీడియట్, పారిశ్రామిక శిక్షణ, శిక్షణా పట్టా, డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్, ఔషధ విద్య తదితర విద్యార్హతలు కలిగిన యువత ఈ ఉద్యోగ మహామేళాలో పాల్గొనవచ్చని నిర్వాహకులు తెలిపారు. ఉద్యోగార్థుల నుంచి ఎలాంటి రుసుము వసూలు చేయకుండా ఉచితంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.సెప్టెంబర్ 19న ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు లక్కారం గ్రామంలోని వీవీఆర్ గార్డెన్స్‌లో ఉద్యోగ మహామేళా జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు తమ విద్యార్హతలకు సంబంధించిన ధ్రువపత్రాలు, జీవిత చరిత్ర ప్రతులతో హాజరై అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. **యువత భవిష్యత్తే లక్ష్యంగా ఇ ఎల్ వి భాస్కర్ అడుగులు** ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న యువతకు అవకాశాలు కల్పించడం ద్వారా వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలన్నదే ఇ ఎల్ వి భాస్కర్ ప్రధాన ఉద్దేశమని ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. కేవలం మాటలకే పరిమితం కాకుండా యువతకు ప్రత్యక్షంగా ఉపయోగపడే కార్యక్రమాలను చేపడుతూ ముందుకు సాగుతున్న ఎల్వీ భాస్కర్ సేవా కార్యక్రమాలకు ఈ ఉద్యోగ మహామేళా మరో ఉదాహరణగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న ప్రతి యువతీ యువకుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇ ఎల్ వి భాస్కర్ కోరారు. వివరాలకు సంప్రదించండి: 95508 43338

# శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో ఘనంగా కుంకుమార్చన

**● శ్రావణమాసం చివరి శుక్రవారం సందర్భంగా**
**మహిళా భక్తుల ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం**



**తొలి అక్షరం/చౌటుప్పల్: సెప్టెంబర్ 11:** చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో శ్రావణమాసం చివరి శుక్రవారం సందర్భంగా దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో కుంకుమార్చన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి కుంకుమార్చన చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వేద పండితులు బ్రహ్మశ్రీ సంతోష్ కుమార్ శాస్త్రి పంతులు వేద మంత్రోచ్చరణల మధ్య కుంకుమార్చన కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది.కార్యక్రమానికి చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆశీస్సులతో కుంకుమార్చనలో పాల్గొన్న ప్రతి మహిళా భక్తురాలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అలాగే చౌటుప్పల్ మున్సిపల్ ప్రజలందరూ శ్రీ వెంకటేశ్వర స్వామివారి కృపతో సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు.భక్తుల ఆధ్యాత్మిక విశ్వాసాలను పెంపొందించేలా కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించిన దేవాలయ కమిటీ సభ్యులను మున్సిపల్ చైర్మన్ అభినందించారు.అనంతరం దేవాలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాన పోషకులు, దేవాలయ కమిటీ సభ్యులు, మహిళా భక్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అంకిరెడ్డిగూడెం అభివృద్ధికి సుర్వి మల్లేష్ గౌడ్ మాస్టర్ ప్లాన్

**గ్రామ అవసరాలే ప్రాధాన్యంగా వికసిత్**
**గ్రామపంచాయతీ ప్రణాళిక ప్రజల**
**భాగస్వామ్యంతో అభివృద్ధికి సరికొత్త బాట**



**తొలి అక్షరం/చౌటుప్పల్, సెప్టెంబర్ 11:** అంకిరెడ్డిగూడెం గ్రామ అభివృద్ధే లక్ష్యంగా సర్పంచ్ సుర్వి మల్లేష్ గౌడ్ ముందడుగు వేశారు. గ్రామంలోని ప్రతి కుటుంబానికి అవసరమైన మౌలిక వసతులు అందించడంతో పాటు రైతులు, మహిళలు, యువత, విద్యార్థులకు ఉపయోగపడేలా సమగ్ర అభివృద్ధి ప్రణాళికను రూపొందించేందుకు కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఆయన అధ్యక్షతన వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళికపై గ్రామసభ నిర్వహించారు. గ్రామాభివృద్ధి విషయంలో ప్రజల అవసరాలకే పెద్దపీట వేస్తున్న సుర్వి మల్లేష్ గౌడ్, గ్రామసభలో ప్రజల అభిప్రాయాలను స్వీకరించి అవసరమైన అభివృద్ధి పనులను ప్రణాళికలో చేర్చాలని సూచించారు. గ్రామానికి ఏ పనులు అత్యవసరమో గుర్తించి, వాటిని ప్రాధాన్యతా క్రమంలో చేపట్టేలా ప్రణాళిక సిద్ధం చేయాలని స్పష్టం చేశారు.గ్రామంలో నీటి సంరక్షణ, గ్రామీణ మౌలిక వసతులు, జీవనోపాధుల కల్పన, విపత్తుల నిర్వహణ వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారు. రైతులకు అవసరమైన పనులతో పాటు అంగన్వాడీ కేంద్ర భవనాలు, గ్రంథాలయం, నైపుణ్యాభివృద్ధి భవనాలు, మెటల్ రహదారులు, సీసీ రహదారులు తదితర అభివృద్ధి పనులను గుర్తించి ప్రణాళికలో పొందుపరచాలని సర్పంచ్ సూచించారు.గ్రామ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ సర్పంచ్ సుర్వి మల్లేష్ గౌడ్ తీసుకుంటున్న చర్యలపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజలతో కలిసి పనిచేస్తూ అంకిరెడ్డిగూడెంను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు సర్పంచ్ చేస్తున్న కృషి అభినందనీయమని గ్రామ పెద్దలు పేర్కొన్నారు.ఈ గ్రామసభకు ఏపీవో ఈశ్వరయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పాలకవర్గ సభ్యులు బత్తుల అనుష మహేష్ గౌడ్, దొడ్ల అండాలు సెట్టయ్య గౌడ్, ఆశా కార్యకర్త బొల్లు అండాలు, పంచాయతీ కార్యదర్శి గంగాపురం పాండుగౌడ్, గ్రామ మహిళలు, గ్రామ పెద్దలు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# మట్టి వినాయకులను పూజిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

**● పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా భారత్ సేవా సహకార ఫోరం**
**ఆధ్వర్యంలో ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ**





**తొలి అక్షరం/చౌటుప్పల్, సెప్టెంబర్ 11:**పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్క పౌరుని బాధ్యత అని, పర్యావరణానికి హాని కలిగించని మట్టి వినాయక విగ్రహాలను పూజించి ప్రకృతిని కాపాడాలని భారత్ సేవా సహకార ఫోరం ట్రస్ట్ సభ్యులు బొబ్బిళ్ళ మురళి అన్నారు.శుక్రవారం చౌటుప్పల్ పురపాలక కేంద్రంలో భారత్ సేవా సహకార ఫోరం ఆధ్వర్యంలో, తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ సౌజన్యంతో ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజలకు మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బొబ్బిళ్ళ మురళి మాట్లాడుతూ.. వినాయక చవితి సందర్భంగా పర్యావరణానికి హాని కలిగించే రసాయనాలు, రంగులతో తయారు చేసిన విగ్రహాలకు బదులుగా సహజసిద్ధమైన మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను పూజించడం ద్వారా చెరువులు, కుంటలు, నీటి వనరులను పరిరక్షించవచ్చన్నారు. ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడంతో పాటు మట్టి వినాయకుల వినియోగాన్ని ప్రోత్సహించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రినిటీ విద్యాలయ డైరెక్టర్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల, మున్సిపల్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు నరసింహా గౌడ్, శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ కమిటీ ధర్మకర్తలు ఆవుల యేసు యాదవ్, వరకాల రవి గౌడ్, బొబ్బిళ్ళ సామ్రాట్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ' ముసుగులో ఇసుక 'ఆకేరు'!

**పదుల సంఖ్యలో కథనాలు వచ్చినా మారని తీరు**
**అధికార పార్టీ నేతల**
**అండదండలతో యథేచ్ఛగా దందాలి**
**ఒక్క అనుమతితో ఐదు లోడులు దాటేస్తున్న వైనం**






**తొలి అక్షరం/నెల్లికుదురు సెప్టెంబర్ 11:** నెల్లికుదురు,పేదల సొంతింటి కల 'ఇందిరమ్మ ఇళ్లు'.. ఆ పథకం పేరు చెప్పి ఇసుక అక్రమార్కులు రూ.లక్షలు నొక్కేస్తున్నారు. నిబంధనలను కాగితాలకే పరిమితం చేస్తూ, అధికారుల కళ్లముందే సహజ వనరులను విచక్షణారహితంగా తోడేస్తున్నారు. పత్రికల్లో ఎన్నిసార్లు కథనాలు వచ్చినా, క్షేత్రస్థాయిలో పరిస్థితి మారని తీరుపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండల పరిధిలోని ఆకేరు వాగే లక్ష్యంగా ఇసుక మాఫియా పగలు, రాత్రి తేడా లేకుండా దందా సాగిస్తోంది. **అధికారులు ఎందుకు మౌనంగా ఉన్నారు?** మండలంలోని కొత్తపల్లి, మొదనతూర్తి, మునగలవీడు గ్రామాల పరిధిలోని ఆకేరు వాగు నుంచి ప్రతిరోజూ పదుల సంఖ్యలో ట్రాక్టర్లు, లారీలు ఇసుకను తరలిస్తున్నాయి. వార్తాపత్రికల్లో రోజువారీగా వార్తలు వస్తున్నా, గ్రామస్థులు ఫోన్లు చేసి మొరపెట్టుకున్నా అధికారులు స్పందించకపోవడం వెనుక బలమైన కారణాలు ఉన్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికార పార్టీ నేతల అండదండలు పుష్కలంగా ఉండటంతోనే అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే అనుమానాలు నెల్లికుదురు మండలంలో బలంగా వినిపిస్తున్నాయి. కొందరు నేతల అభయహస్తంతో పాటు, 'మామూళ్ల' మత్తులో యంత్రాంగం నిద్ర నటిస్తోందని స్థానికులు మండిపడుతున్నారు.**ఒక్క అనుమతితో ఐదు లోడులు!** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల కోసం ఇచ్చే ఒక్క అనుమతి పత్రాన్ని ఆసరాగా చేసుకుని, ఏకంగా నాలుగు నుంచి ఐదు లోడుల ఇసుకను తరలిస్తున్నారు. పగటిపూట నిర్మానుష్య ప్రదేశాల్లో నిల్వ (డంప్) చేసి, రాత్రి వేళల్లో రహస్యంగా పట్టణాలకు తరలిస్తూ కాంట్రాక్టర్లకు విక్రయిస్తున్నారు. కొందరు ట్రాక్టర్ యజమానులు సిండికేట్‌గా ఏర్పడి ఈ దందా నడుపుతున్నారు. దీనికితోడు కొన్ని గ్రామాల్లో గ్రామాభివృద్ధి పేరుతో టాక్సీ వసూళ్లు కూడా చేస్తున్నట్లు సమాచారం.**ప్రాణాల మీదకు తెస్తున్న మైనర్ డ్రైవర్లు** అనుభవం లేని మైనర్ డ్రైవర్లను ట్రాక్టర్లపై కూర్చోబెట్టి, గ్రామాల్లో అతి వేగంగా తోలుతుండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని పాత కొత్తపల్లి, మొదనతూర్తి నివాసితులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై, అక్రమ ఇసుక రవాణాదారులపై జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే కఠిన చర్యలు తీసుకోకపోతే ఆకేరు వాగు రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని స్థానిక ప్రజలు హెచ్చరిస్తున్నారు.

# తెలంగాణ మెడికల్ సీట్లు తెలంగాణ విద్యార్థులకే ఇవ్వాలి: డిఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు డాక్టర్ వివేక్



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 11:** తెలంగాణ మెడికల్ సీట్లు తెలంగాణ విద్యార్థులకు ఇవ్వాలని డి ఎస్ ఎఫ్ ఐ జాతీయ అధ్యక్షులు డాక్టర్ వివేక్ డిమాండ్ చేశారు. శుక్రవారం హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ నీట్ తల్లితండ్రుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో హాజరై ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని తెచ్చుకున్నదే "మన నీళ్ళు – నిధులు – నియామకాలు" కోసం కానీ నేడు తెలంగాణలో మన నియామకాలు వేరే రాష్ట్రం వారు దోచుకుపోతున్నారు అంటే యావత్ సమాజం సిగ్గుపడాలి అని అన్నారు.తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 150 సవరించకపోతే అసెంబ్లీ తెలంగాణ నీట్ విద్యార్థులతో అసెంబ్లీ స్తంభింపచేస్తాం అన్నారు.తెలంగాణ ప్రజల పన్నుల డబ్బుతో నిర్మించిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలు, తెలంగాణ ప్రజల కోసం ఏర్పాటు చేసిన వైద్య సీట్లు.. కానీ జీవో నెంబర్ 150 పేరుతో తెలంగాణ విద్యార్థుల హక్కులను కాలరాస్తే చూస్తూ ఊరుకునేది లేదని,తెలంగాణలో చదివి, తెలంగాణలోనే వైద్య విద్యను అభ్యసించాలని కలలు కంటున్న పేద, మధ్యతరగతి విద్యార్థుల ఆశలపై ఈ నిర్ణయం నీళ్లు చల్లుతోంది అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశం నీట్ విద్యార్థుల తల్లి తండ్రులు సంఘం యాదగిరి అధ్యక్షతన జరగగా ప్రొఫెసర్ లక్ష్మీ నారాయణ ,గాలి వినోద్ కుమార్ , రాష్ట్ర కార్యదర్శి కెలోత్ సాయికుమార్, కోశాధికారి గూగులోతు సూర్య ప్రకాష్ ,తెలంగాణ క్రాంతిదల్ పృథ్వీరాజ్ ,తెలంగాణ శ్యామ్ ,సామాజిక ఉద్యమకారుడు బక్క జడ్సన్ , ఖమ్మం డాక్టర్ మెడికల్ అకాడమి చైర్మన్ రాయల సతీష్ బాబు ,రాష్ట్ర ఉపాధ్యక్షులు అశోక్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు నాగరాజు,రాష్ట్ర నాయకులు మధు,వివిధ జిల్లాల పేరెంట్స్,మేధావులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకులనే పూజిద్దాం.. వాతావరణ సమతుల్యతను కాపాడుకుందాం

**- అప్పారావుపేట హెచ్‌ఎం శ్రవణ్ కుమార్.**



**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 11:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని అప్పారావుపేట ఉన్నత పాఠశాలలో విద్యార్థి విద్యార్థులచే తయారుచేసిన ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల వల్ల పర్యావరణానికి తీవ్ర విఘాతం కలుగుతోందని, ప్రకృతిని, వాతావరణ సమతుల్యతను కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలనే పూజించాలని అప్పలరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బూర్గుపల్లి శ్రవణ్ కుమార్ పిలుపునిచ్చారు.వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని నెక్కొండ మండలం అప్పలరావుపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం హెచ్‌ఎం శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులు మట్టి వినాయక విగ్రహాలను ఉత్సాహంగా తయారు చేశారు. విద్యార్థులు తయారుచేసిన విగ్రహాలను పంపిణీ చేసి అనంతరం నిర్వహించిన సమావేశంలో హెచ్‌ఎం మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలలో మట్టి విగ్రహాలను తయారు చేయడమే కాకుండా, గ్రామస్థులకు కూడా వీటి వినియోగంపై అవగాహన కల్పించాలని సూచించారు. రసాయన రంగులు లేని మట్టి విగ్రహాలను పూజించడం ద్వారా జలవనరులను, పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని అన్నారు.ఈ సందర్భంగా అత్యంత ప్రతిభావంతంగా మట్టి విగ్రహాలను రూపొందించిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీంద్రనాథ్, గీత, భూలక్ష్మి, వెంకట్రాజం, దయాకర్, యాకయ్య, సునీత తదితరులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# వినాయక చవితిని పర్యావరణహితంగా, రసాయన రహితంగా జరుపుకోవాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. అనిల్ కుమార్




**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 11:** వినాయక చవితి పర్వదినాన్ని పర్యావరణ హితముగా, రసాయన రహితంగా జరుపుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ అనిల్ కుమార్ సూచించారు. శుక్రవారం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణలో మట్టి గణపతి ప్రతిమలను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. అనిల్ కుమార్ అధికారులు, కలెక్టరేట్ సిబ్బందికి పంపిణీ చేశారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...వినాయక చవితి పండుగను పర్యావరణహితంగా, రసాయన రహితంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (గ్రాశీ), ప్రమాదకర రసాయన రంగులతో తయారు చేసిన విగ్రహాల వల్ల జల వనరులు కలుషితమై పర్యావరణానికి తీవ్ర విఘాతం కలుగుతోందని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా మట్టి విగ్రహాలనే పూజించి నీటి మూలాలను, పర్యావరణాన్ని కాపాడుకోవాలని కోరారు. ప్లాస్టిక్, రసాయన విగ్రహాల వాడకాన్ని పూర్తిగా నివారించి, పర్యావరణ పరిరక్షణ ఉద్యమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి సాయి శ్రీజ, డి.పి.ఆర్.ఓ రాజేంద్రప్రసాద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.


# పేద ప్రజల ఆరోగ్యమే శ్రీరామరక్ష

## - మెడికేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




**తొలి అక్షరం/పెద్దవంగర సెప్టెంబర్ 11:** మండలం లోని బీసీ తండా గ్రామపంచాయతీ ఆవరణలో జరిగిన ఉచిత వైద్య శిబిరం లో మెడికేర్ హాస్పిటల్ యాజమాన్యం నర్కుటి రాము మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్య రక్షణ ప్రధాన ధ్యేయంగా పెద్దవంగర మండలంలోని బీసీ తండా గ్రామపంచాయతీలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నామని తొర్రూర్ కు చెందిన ప్రముఖ మెడికేర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ నర్కుటి రాము అన్నారు ఉచిత ఆరోగ్య శిబిరాన్ని స్థానిక ప్రజలు నుంచి విశేష స్పందన లభించింది మెడికేర్ హాస్పిటల్ డైరెక్టర్ నరుకుటి రాము పర్యవేక్షణలో అనుభవిజ్ఞులైన వైద్యులు ఆసుపత్రి సిబ్బంది వందమంది గ్రామస్తులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించామన్నారు బీపీ షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించేందుకు పరీక్షలు చేసి బాధితులకు అవసరమైన ఔషధాలను ఉచితంగా పంపిణీ చేశారు అత్యవసర సమయంలో గ్రామీణ ప్రజలకు రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో తొర్రూరు డివిజన్ లో ఉన్న గ్రామాలకు ఉచిత అంబులెన్స్ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకొని వచ్చినాము అనీ అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధరావత్ రమేష్. ఉపసర్పంచ్ భూక్యా నవీన్. వార్డ్ సభ్యులు ధరవత్ బాలు నాయక్. మమత. రజిత. గ్రామ ప్రజలు తండా వాసులు తదితరులు పాల్గొన్నారు

# బీసీ తండా గ్రామపంచాయతీలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ





**తొలి అక్షరం/పెద్దవంగర సెప్టెంబర్ 11:** మండల కేంద్రంలో బీసీ తండా గ్రామపంచాయతీలో జరిగిన నూతన తెల్ల రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమానికి సర్పంచ్ ధరావత్ రమేష్ పాల్గొని వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న ఆరు గ్యారెంటీలలో భాగంగా రేషన్ కార్డు ప్రతి పేద కుటుంబానికి తినడానికి తిండి కట్టుకోవడానికి బట్ట అన్నట్టు గా సన్న బియ్యం ఇస్తున్న ఘనత ఒకే ఒక రాష్ట్రం తెలంగాణ రాష్ట్ర పేద ప్రజలు ఎంతో సంతోషం గా ఉన్నారని ప్రతి కుటుంబం కాంగ్రెస్ పార్టీ కి రుణపడి ఉన్నారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ భూక్యా నవీన్. వార్డు సభ్యులు ధరావత్ బాల్ నాయక్. ధరావత్ మమత. రజిత. గ్రామ సభ్యులు ధరావత్ శ్రీనివాస్. శివ. సోమ్లా. లక్ష్మి. పాప. సూరి. తార. హనుమ. శ్రీలత. తదితరులు పాల్గొన్నారు

# గ్రామ పంచాయతీలకు నిధులు మంజూరు గ్రామాల ఖాతాల్లోకే ఆదాయం

● అభివృద్ధికి మరింత ఊతం ● ప్రజా ప్రభుత్వ నిర్ణయంపై

చంద్రుగొండ సర్పంచ్ బక్కి కవిత -అశోక్ హర్షం



**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 11:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం నుండి తెలంగాణలోని గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం శుభవార్త అందించిందని చంద్రుగొండ గ్రామ సర్పంచ్ బక్కి కవిత అశోక్ తెలిపారు .పంచాయతీలకు వచ్చే ఆదాయాన్ని ఇకపై ట్రెజరీలో జమ చేయకుండా నేరుగా వాటి బ్యాంకు ఖాతాల్లోనే జమ చేసుకునే వెసులుబాటు కల్పిస్తూ పంచాయతీరాజ్ చట్టం-2018 సవరణ బిల్లును అసెంబ్లీ ఆమోదించడం అభినందనీయమన్నారు. ఇప్పటివరకు పంచాయతీల ఆదాయాన్ని ట్రెజరీలో జమ చేసిన అనంతరం అవసరాలకు నిధులు డ్రా చేసుకోవడంలో అనేక ఇబ్బందులు ఎదురయ్యేవని తెలిపారు. తాజా నిర్ణయంతో గ్రామసభ తీర్మానం మేరకు నిధులను వినియోగించుకునే అవకాశం ఏర్పడటం వల్ల స్థానిక అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయని పేర్కొన్నారు. పంచాయతీలకు వచ్చే ప్రతి రూపాయి గ్రామాల అభివృద్ధికే ఉపయోగపడేలా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని బక్కి అశోక్ అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు, పారిశుధ్యం, తాగునీరు తదితర అభివృద్ధి కార్యక్రమాలకు ఇది మరింత ఉపయోగకరంగా మారుతుందని తెలిపారు.

# పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ బాధితుల ఎక్స్‌గ్రేషియా తక్షణమే విడుదల చేయాలి

కులాంతర వివాహితుల ప్రోత్సాహక నగదు

బకాయిలను తక్షణమే చెల్లించాలి

కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 11:** మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఎస్సీ ఎస్టీ దౌర్జన్యాల నిరోధక చట్టం (POA Act) కింద నమోదైన కేసులలో మంది బాధితుల ఎక్స్‌గ్రేషియా, అలాగే కులాంతర వివాహం చేసుకున్న జంటలకు ప్రభుత్వం అందించాల్సిన రెండున్నర లక్షల ప్రోత్సాహక నగదు వెంటనే విడుదల చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి డిమాండ్ చేశారు. కేవీపీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అనిల్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూలి, జిల్లావ్యాప్తంగా గత మూడేళ్లుగా ఎాజ, ఎా దౌర్జన్యాల కేసుల్లో బాధితులైన కుటుంబాలకు చట్ట ప్రకారం అందాల్సిన ప్రభుత్వ పరిహారం అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. బాధిత కుటుంబాల్లో అత్యధికులు పేదలు, ఆర్థికంగా వెనుకబడిన వారేనని, వారికి సకాలంలో ఎక్స్‌గ్రేషియా అందకపోవడం వల్ల న్యాయం జరగడమే కాకుండా ఆర్థిక భారం కూడా పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. **బాధితులకు అందాల్సిన పరిహారం మూడేళ్లుగా పెండింగ్** SC, ST బాధితులకు చట్టం ప్రకారం వివిధ దశల్లో అందాల్సిన ఎక్స్ గ్రేషియా నిధులు మూడేళ్లుగా పెండింగ్ లో ఉండటం తీవ్ర ఆందోళన కలిగించే విషయమని రామ్మూర్తి అన్నారు. ప్రభుత్వం తక్షణమే అవసరమైన నిధులను విడుదల చేసి, అర్హులైన ప్రతి బాధితుడికి పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. **కులాంతర వివాహితులకు ప్రోత్సాహక నగదు ఎప్పుడు?** కుల వ్యవస్థ నిర్మూలనకు, సామాజిక సమానత్వానికి కులాంతర వివాహాలు ఎంతో దోహదపడతాయని, అలాంటి వివాహాలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక సహాయం కూడా గత మూడేళ్లుగా పెండింగ్‌లో ఉండటం బాధాకరమని అన్నారు. ప్రోత్సాహక నగదు కోసం లబ్ధిదారులు సంబంధిత కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నప్పటికీ సరైన సమాధానం లభించడం లేదని తెలిపారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్ బకాయిలను విడుదల చేసి, అర్హులైన కులాంతర వివాహితుల ఖాతాల్లో నగదు జమ చేయాలని డిమాండ్ చేశారు. అధికారుల నిర్లక్ష్యాన్ని విడనాడాలి నిధుల మంజూరులో జరుగుతున్న జాప్యం, సంబంధిత శాఖల సమన్వయ లోపం వల్ల వందలాది మంది లబ్ధిదారులు ఏళ్ల తరబడి ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని నాగార్జున విమర్శించారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా జోక్యం చేసుకుని పెండింగ్ కేసులపై సమీక్ష నిర్వహించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న SC, ST బాధితుల ఎక్స్‌గ్రేషియా నిధులను వెంటనే విడుదల చేయాలి, ఎాఎా చాష్ కింద నమోదైన కేసుల అర్హులైన బాధితులకు చట్ట ప్రకారం రావాల్సిన పరిహారాన్ని తక్షణమే అందించాలి. కులాంతర వివాహం చేసుకున్న జంటలకు గత మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ప్రోత్సాహక నగదును వెంటనే విడుదల చేయాలి, అర్హులైన లబ్ధిదారుల ఖాతాల్లో ప్రోత్సాహక నగదును నేరుగా జమ చేయాలి, జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి పెండింగ్ కేసులపై సమీక్ష నిర్వహించి, త్వరితగతిన పరిష్కరించాలి, భవిష్యత్తులో ఎక్స్‌గ్రేషియా, కులాంతర వివాహ ప్రోత్సాహకాలు పెండింగ్ కాకుండా సకాలంలో నిధులు విడుదల చేయాలి. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా నాయకులు చేపూరి గణేష్ పెంటిక వెంకట్ రాములు మచ్చ వెంకన్న నాగేల్లి సురేష్ సోమరపు ఎల్లయ్య షేక్ ఖాదర్ బాబా మిట్టగడుపుల వెంకన్న శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మన మట్టి...మన గణపతి
రసాయన గణపతి వద్దు - మట్టి గణపతి ముద్దు
మబ్బుల నుండి కురిసే వర్షపు బిందువుకు
సిరిమల్లెల మనసులాంటి పరిమళాన్నిచ్చే మట్టి...
ఆ మట్టితో రూపుదిద్దుకున్న స్వామి రూపం
మన పల్లె ముఖచిత్రం, మన సంస్కృతికి ప్రతిరూపం!
రసాయనాల రంగులు వద్దు,
ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ హంగులు వద్దు!
ప్రకృతి ఇచ్చిన పరమ పవిత్ర మట్టితో
ముచ్చటైన బొజ్జ గణపయ్యను మలుద్దాం...
పూజిద్దాం...పునీతులవుదాం
ప్రకృతితో కలసి పండగ చేసుకుందాం
నీటిలో కరిగితే కలత చెందని రూపు...
నదులకు, చెరువులకు జీవనదిగా మారే ప్రాణప్రదాత!
మట్టి వినాయకుడి పూజ అంటే
మన ప్రాకృతిక సమతుల్యతను కాపాడుకోవడమే.
మట్టిలో పుట్టి, మట్టితో రూపింది,
మళ్లీ నీటిలో కరిగి మట్టిగా మారే
ఓ విఘ్నరాజా...
సమస్త పర్యావరణాన్ని కాపాడే బుద్ధిని
మా అందరికీ ప్రసాదించు!
పచ్చని రేపటి కోసం...
ప్లాస్టిక్ హంగుల మెరుపులకంటే
అమ్మ లాంటి నేలతల్లి మట్టి సువాసనే మిన్న!
మట్టి గణపతిని పూజిద్దాం...
చెరువుల జీవాన్ని నిలబెడదాం!
ఈ గణేష్ చతుర్థికి ప్రమాణం చేద్దాం,
మన పరిసరాలను స్వచ్ఛంగా ఉంచుకుందాం.
పర్యావరణ హిత మట్టి వినాయకుడినే నిలుపుదాం,
సృష్టి అంతటికీ మేలు చేకూరుద్దాం!

మురళి సింగర్
(NSS Volunteer)
సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం జానపద కళల శాఖ (MA జానపదం)



# వాగులను కాపాడాల్సిన బాధ్యత అందరి: మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు

ఎలికట్ట వాగును ఎ
సందర్శించిన మాజీ ఎమ్మెల్యే
వాగులో విద్యుత్తు టవర్లను ఏర్పాటు
చేస్తున్న పట్టించుకోని
ఇరిగేషన్ అధికారులు
ఇరిగేషన్ అధికారుల అలసత్వమే కారణం
అంటున్నా రెవెన్యూ అధికారులు
వాగులో అక్రమ కట్టడాలపై ఆవేదన వ్యక్తం
చేస్తున్న ఎలికట్ట గ్రామస్తులు
రాత్రిపూట పనులు కొనసాగిస్తూ టవర్లు
నిర్మిస్తున్న ఓ ప్రైవేటు సంస్థ యాజమాన్యం



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్11:** వాగులు, కాలువలు, చెరువులు వంటి సహజ నీటి వనరులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు అన్నారు. ఎలికట్ట గ్రామ పరిధిలోని వాగును ఆయన గురువారం సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాగుల్లో ఇష్టారాజ్యంగా నిర్మాణాలు చేపడితే సహజ నీటి ప్రవాహానికి తీవ్ర ఆటంకం ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో భూగర్భ జలాలు మరింత క్షీణించే ప్రమాదం ఉందని, భవిష్యత్ తరాలకు నీటి కొరత ఏర్పడే అవకాశం ఉందని హెచ్చరించారు. హైదరాబాద్ నగర నీటి అవసరాలను తీర్చడంతో పాటు వరదల నియంత్రణ కోసం నిజాం కాలంలో అనేక చెరువులు, నీటి వనరులు, వాగులు, కాలువల వ్యవస్థలను అభివృద్ధి చేశారని ఆయన గుర్తుచేశారు. ముఖ్యంగా 1908లో హైదరాబాద్‌లో సంభవించిన భారీ వరదల అనంతరం నీటి ప్రవాహ మార్గాల ప్రాధాన్యత మరింత స్పష్టమైందన్నారు. పూర్వీకులు వ్యవసాయం, సాగునీటి అవసరాల కోసం ఏర్పాటు చేసిన వాగులు, పాత కాలువలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో వాగుల్లో నీరు సాఫీగా ప్రవహించేలా అడ్డంకులను తొలగిస్తూ నీటి ప్రవాహానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకునేవారని తెలిపారు. ప్రస్తుతం అదే వాగుల్లో నిర్మాణాలు చేపడుతూ సహజ నీటి ప్రవాహాన్ని అడ్డుకోవడం ఆందోళనకరమన్నారు. ఎలికట్ట వాగులో విద్యుత్ టవర్ల నిర్మాణ పనులు జరుగుతున్నప్పటికీ సంబంధిత ఇరిగేషన్ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. రాత్రి వేళల్లో సైతం పనులు కొనసాగిస్తూ టవర్ల నిర్మాణం చేపడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు వాగు పరిధిలో నిర్మాణాల విషయంలో ఇరిగేషన్ అధికారుల అలసత్వమే కారణమని రెవెన్యూ అధికారులు పేర్కొంటున్నారని తెలిపారు. వాగుల పరిరక్షణ విషయంలో అధికారులు కేవలం వివరణలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించాలని బక్కని నరసింహులు కోరారు. వాగు పరిధిలో జరుగుతున్న నిర్మాణాలపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనలు ఉల్లంఘించినట్లయితే తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వాగులు, కాలువలకు శాశ్వత రక్షణ కల్పించి భవిష్యత్ తరాలకు నీటి వనరులను అందుబాటులో ఉంచాలని ఆయన కోరారు.

# జెడ్పీ ఉన్నత పాఠశాల నెక్కొండ ఆంగ్ల ఉపాధ్యాయుడికి ఘనసన్మానం

### - నెక్కొండ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి





**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 11:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల నెక్కొండ నుండి ఫారిన్ సర్వీస్ పై వరంగల్ లోని బి.ఎడ్ కళాశాలకు వెళ్లిన ఆంగ్ల ఉపాధ్యాయునికి ఘన సన్మానం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయులుగా పని చేస్తూ వరంగల్ లోని బి.ఎడ్ కళాశాలకు లెక్చరర్గా వెళ్లిన ఆంగ్ల ఉపాధ్యాయులు వంగర లక్ష్మణ్ కి ఘన సన్మానం చేయనైనది ఇట్టి సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి అధ్యక్షత వహించి మాట్లాడుతూ లక్ష్మణ్ ప్రతిభ కలిగిన ఉపాధ్యాయులని చక్కని ఆంగ్ల బోధన విద్యార్థులకు అందించేవారని ఎంతోమంది విద్యార్థులకు చక్కగా ఇంగ్లీష్ బోధించి వారికి స్పోకెన్ ఇంగ్లీష్ లో కూడా మంచి మెలకువలు నేర్పించి ఎంతోమంది పిల్లలు ఆంగ్లంలో మాట్లాడినట్లు చేసినటువంటి మంచి ఉపాధ్యాయులు లక్ష్మణ్ అని కొనియాడారు వీరు విద్యార్థులకు ఆంగ్ల బోధనే కాకుండా స్టేట్ రిసోర్స్ పర్సన్ గా టెక్స్ట్ బుక్ రైటర్ గా కొనసాగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ దాదాపు 8 వేల రూపాయలు తన సొంత నిధులను వెచ్చించి పాఠశాలలోని బాలబాలికలకు తల చక్కగా దువ్వుకునే అలవాటు చిన్నతనము నుండే నేర్చుకునే విధంగా ఒక నిలువుటద్దమును దువ్వెనలు నాప్కిన్స్ అదేవిధంగా బాలికలకు రిబ్బన్స్ కూడా బహుకరించారు ఈ విధంగా ఎంతో సేవా గుణం కలిగిన లక్ష్మణ్ గారు గతఎనిమిది సంవత్సరాల లో ఈ పాఠశాలలో ఎంతో మంది విద్యార్థులకు వివిధ రకాలైన వస్తువులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు లక్ష్మణ్ ని శాలువాలు మెమొంటోలతో అదేవిధంగా పూలమాలలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో ఈ పాఠశాల నుండి రిటైర్ అయిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రంగారావు అదేవిధంగా ఈ పాఠశాలలో గతంలో పనిచేసిన ఉపాధ్యాయులు రాపోలు యాకయ్య గారు , ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాన్ నాయక్ అదేవిధంగా సురేందర్ రెడ్డి ఉప్పలయ్య , ఉమా, ఖతీజుల్ కుబ్రా, ఐలయ్య, వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి, రంజిత్ కుమార్, ప్రశాంత్, ఆఫీస్ అబార్డినేటుగా రిటైర్ అయిన మదర్ విద్యార్థినీ విద్యార్థులు అదేవిధంగా, ఈ కార్యక్రమం ముఖ్య సమన్వయకర్త గా గణిత ఉపాధ్యాయులు బండారి రమేష్ వ్యవహరించారు.

# అభివృద్ధి పదంలో దూసుకుపోతున్న బంజరపల్లి గ్రామ పంచాయతీ

### - బంజరపల్లి గ్రామ సర్పంచ్ భూక్య రమేష్ రాథోడ్



**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 11:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని బంజరపల్లి గ్రామంలో డబుల్ ధమాకా అభివృద్ధి వివో బిల్డింగ్ నిర్మాణ పనులు సి సి రోడ్డు నిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగించడం జరుగుతుంది. బంజరపల్లి గ్రామ పరిధిలోని వివో బిల్డింగ్ నిర్మాణ పనులు మరియు సీసీ రోడ్డు నిర్మాణ పనులను పర్యవేక్షించిన సర్పంచ్ భూక్యా రమేష్ రాథోడ్. ఈ సందర్భంగా బంజరపల్లి సర్పంచ్ రమేష్ రాథోడ్ మాట్లాడుతూ బంజరు పల్లె గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామ పాలకవర్గం, గ్రామ పెద్దలు ప్రముఖులు గ్రామస్తులందరి సహకారంతో బంజరపల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో దూసుకుపోయే విధంగా చర్యలు తీసుకుంటానని , అదేవిధంగా సహకరించిన గ్రామస్తులు అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు.ఈ కార్యక్రమంలో జనగాం వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ బోడ భాస్కర్ నాయక్, గణేష్ కృష్ణ మరియు ముఖ్య కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# బంజరు పల్లె గ్రామపంచాయతీ ధర్మ తండాలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

### - బంజరపల్లి సర్పంచ్ భూక్య రమేష్ రాథోడ్



**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 11:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని ధర్మ తండా లో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం బంజరపల్లి గ్రామ పంచాయతీలో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ భూక్య రమేష్ రాథోడ్ లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం స్మార్ట్ రేషన్ కార్డులను అందిస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ కార్డులు అందేలా చూస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు, పంచాయతీ కార్యదర్శి మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు. అనంతరం లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.

# జర్నలిస్టుల జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ముత్యాల రమేష్



**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 11:** తెలంగాణ జర్నలిస్ట్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ముత్యాల రమేష్ నియమితులయ్యారు. జేఏసీ రాష్ట్ర చైర్మన్ తోగరి కరుణాకర్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు.

# కొరటికల్ వాసి కొండ్ర సైదమ్మకు ఉత్తమ ఉపాధ్యాయురాలి అవార్డు

### - విద్యారంగంలో విశిష్ట సేవలకు ఘన సత్కారం



**తొలి అక్షరం/చౌటుప్పల్ సెప్టెంబర్ 11:** మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన డాక్టర్ శిర్గమల్ల కిషోర్ సతీమణి, చందుపట్ల మహాత్మా జ్యోతిబాపూలే బాలికల పాఠశాలలో టీజీటీ భౌతిక శాస్త్ర ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్న కొండ్ర సైదమ్మకు ఉత్తమ ఉపాధ్యాయురాలి అవార్డు లభించింది. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు వారిలో శాస్త్ర, భౌతిక శాస్త్రాలపై ఆసక్తిని పెంపొందించేందుకు చేస్తున్న విశిష్ట కృషికి గుర్తింపుగా ఈ పురస్కారం అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పనసం మాధవి, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది కొండ్ర సైదమ్మను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.అవార్డు అందుకున్న సందర్భంగా కొండ్ర సైదమ్మ మాట్లాడుతూ తన తల్లిదండ్రులు, భర్త డాక్టర్ శిర్గమల్ల కిషోర్, అత్తమామల ప్రోత్సాహంతో విద్యా రంగంలో అంకితభావంతో పనిచేస్తున్నానని తెలిపారు. విద్యార్థుల ఉన్నత భవిష్యత్తే తన ప్రధాన లక్ష్యమని, వారికి మెరుగైన విద్యను అందించేందుకు నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.కొండ్ర సైదమ్మకు ఉత్తమ ఉపాధ్యాయురాలి అవార్డు లభించడంపై కుటుంబ సభ్యులు, కొరటికల్ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామానికి, కుటుంబానికి మంచి పేరు తీసుకొచ్చిన ఆమెను పలువురు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# సైన్స్ డ్రామాలో జిల్లా ప్రథమంగా కృష్ణవేణి విద్యార్థులు




**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 11:** జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగిన సౌత్ ఇండియా సైన్స్ డ్రామా పోటీల్లో రామన్నపేట కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు జిల్లా ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. "సేవ్ ఓషియన్ - సేవ్ ఫ్యూచర్ జనరేషన్" థీమ్ తో వారి ప్రదర్శన ఆకట్టుకుంది. విద్యార్థులను కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ సురేష్ అభినందించారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం





**తొలి అక్షరం/నెల్లికుదురు సెప్టెంబర్ 11:** నెల్లికుదురు మండలం కేంద్రంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి సమయు సమాజ నిర్మాణంలో బాధ్యులుగా నిలిపే ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనదని మండల విద్యాశాఖ అధికారి ఆంగోత్ రాందాస్ అన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డు ప్రధాన ఉత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలను పూలమాల, శాలువ, శాశ్వత సీల్డ్ లతోపాటు ప్రశంసా పత్రాన్ని ఇచ్చి సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుడు కొవ్వతిలా కరిగిపోతూ సమాజానికి వెలుగునిస్తూ పూర్తి బాధ్యతను నిర్వర్తిస్తుంటారని తెలిపారు సన్మానం పొందిన ప్రతి ఉపాధ్యాయుడి పై బాధ్యత మరింత పెరిగిందని తెలిపారు మండల వ్యాప్తంగా వివిధ పాఠశాలలకు చెందిన 23 మంది మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయు లకు సన్మానం నిర్వహించినట్లు చెప్పారు ఈ కార్యక్రమంలో మేచరాజుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు జె.మంగతాయి జడ్.పి.హెచ్.ఎస్ మునిగలవిడు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు స్వప్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయ సంఘ బాధ్యులు సొంటి రెడ్డి యుగంధర్ రెడ్డి, ఎల్ రవీందర్, యాకయ్య, మండల రాజు, సిహెచ్ రమేష్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.ం

# భోగారంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ




**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 11:** గ్రామపంచాయతీ ఆవరణంలో ఆహార భద్రత స్మార్ట్ కార్డులను సర్పంచ్ కూనూరు సాయికుమార్ గౌడ్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# 'చలో హైదరాబాద్'ను విజయవంతం చేయాలి

### ● ఆర్యవైశ్యులు ఏకతాటిపై నిలవాలి, మండల అధ్యక్షుడు తాటిపల్లి శివకుమార్





**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 11:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని ఆర్యవైశ్యుల ఐక్యతను చాటడంతోపాటు ఆత్మగౌరవాన్ని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు ఈ నెల 13న హైదరాబాద్‌లో నిర్వహించనున్న ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనానికి పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు తాటిపల్లి శివకుమార్ పిలుపునిచ్చారు.సంఘటిత శక్తితోనే సామాజికంగా ఎదురయ్యే సమస్యలను సమర్థంగా పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు. ఆర్యవైశ్యులంతా విభేదాలకు , పార్టీలకు, రాజకీయాలకు,అతీతంగా ఏకతాటిపై నిలిచి, తమ ఆత్మగౌరవాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. హైదరాబాద్‌లో జరిగే ఆత్మీయ సమ్మేళనం ఐక్యతకు వేదికగా నిలవాలని ఆకాంక్షించారు. మండలంలోని ఆర్యవైశ్యులు కుటుంబ సమేతంగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.తాటి పెల్లి శివకుమార్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు,భూపతి వీరన్న మండల కార్యదర్శి,ఇమ్మడి శ్రీనివాస్ మండల కోశాధికారి తదితరులు పాల్గొన్నారు.

# వాగ్య నాయక్ తండాలో సమస్యల పరిష్కారానికి..: వాగ్య నాయక్ తండా సర్పంచ్ భాజూ మిట్టు

**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 11:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని భాగ్య నాయక్ తండా సర్పంచ్, ఉప సర్పంచ్ ముఖ్య నాయకులు ప్రతినిధులు అధికార ప్రతినిధి టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డిని కలవడం జరిగింది. వాగ్య నాయక్ తండాలో సమస్యలపై అధికార ప్రతినిధి టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా వివరించడం జరిగింది. సమస్యల పరిష్కారానికి సాను కూలంగా స్పందించి చర్చించడం జరిగింది .



# మునిపంపుల హైస్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 11:**

రామన్నపేట మండలం జెడ్ పి హెచ్ ఎస్ మునిపంపుల పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం, ముందస్తు వినాయక చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు మట్టి వినాయకుడిని తయారు చేసి పూజించారు.



# అజ్మీర మంగ్య తండాలో బౌసింగ్ మహా రాజు ఆధ్వర్యంలో మహా గోర్ బండారు పూజ మహోత్సవం





**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 11:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోఅజ్మీర మంగ్య నాయక్ తండా తెలంగాణ నుండి పురియాఘడ్ మహారాష్ట్ర వరకు గోర్ -జాగృతి ఐక్యత కోసం సెప్టెంబర్ 1 నుండి సెప్టెంబర్18 వరకు పాదయాత్ర చేసి బంజార ఆరాధ్య దైవము మెరియమా యాడి, సంత్ సేవాలాల్ మహారాజ్ లను దర్శించుకొని సెప్టెంబర్ 19న అజ్మీర మంగ్య తండ మరియమ్మ సేవాలాల్ గుడి పిఠాధిపతి శ్రీ భావుసింగ్ మహారాజ్ అద్వర్యంలో జరిగే మహా భోగ్ బండారు మరియు పూజా కార్యక్రమం జరుగుతుంది. కావున మహ-బాద్ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ ని డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్ లను కలిసి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అజ్మీర మంగ్య తండ ఉపసర్పంచ్ సుమన్, మాజీ వార్డుమెంబర్ యాకుబ్, టెంపుల్ చైర్మన్ మూడు శ్రీను, టెంపుల్ కార్యక్రమం అధికారి అంగోత్ నవీన్ పాల్గొన్నారు

## మట్టి వినాయకుడిని పూజిద్దాం..
# పర్యావరణాన్ని కాపాడుదాం

● పెద్ద నాగారం ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం




**తొలిఅక్షరం/నర్సింహులపేట సెప్టెంబర్ 11:** వినాయక చవితి సందర్భంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీవోపీ) విగ్రహాల వల్ల కలిగే పర్యావరణ, నీటి కాలుష్యంపై పెద్ద నాగారం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వివిధ గ్రామాలు, తండాల్లో పీవోపీతో తయారు చేసిన గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించి నిమజ్జనం చేయడం వల్ల నీటి వనరులు కలుషితమవుతాయని వివరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు జానకి సుమన, సైన్స్ ఉపాధ్యాయులు భూక్య నాగేష్ నాయక్, నరసింహారెడ్డి మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మట్టి గణపతి విగ్రహాలను పూజించాలని సూచించారు. పీవోపీ విగ్రహాల నిమజ్జనం వల్ల నీటిలోని జీవులు, పశువులు, క్రిమికీటకాలకు హాని కలిగే ప్రమాదం ఉందని తెలిపారు. పర్యావరణ కాలుష్యం వల్ల మానవుల ఆరోగ్యంపైనా ప్రతికూల ప్రభావాలు పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. పీవోపీ విగ్రహాలకు బదులుగా మట్టి విగ్రహాలను ఉపయోగించి ప్రకృతిని, నీటి వనరులను కాపాడాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. పర్యావరణ హితమైన వినాయక చవితిని జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సికిందర్, లచ్చు, వెంకటేశ్వరరావు, రాజు, బాలవేణు, మహేశ్వరితో పాటు విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


## కక్కిరేణి పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ





**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 11:** కక్కిరేణి ఎంపీపీ ఎస్ పాఠశాలను ఎంఈఓ సురేందర్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎఫ్ ఎల్ ఎన్ పై సమీక్షించి, మధ్యాహ్న భోజన నాణ్యత, 4వ తరగతి బోధనను పరిశీలించారు.

## జానపద గాయని పద్మకు "మహానంది" పురస్కారం



**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 11:** దోమలపల్లికి చెందిన జానపద గాయని మాసంపల్లి పద్మకు తెలుగు వెలుగు సాహితీ వేదిక, వరంగల్ వారు "మహానంది" పురస్కారం ప్రకటించారు. "ననుగన్న నా పల్లె తల్లిరా" పాటతో గుర్తింపు పొందిన పద్మ ఇప్పటివరకు 10కి పైగా పాటలు పాడారు.

## వాగ్దేవి కళాశాలల్లో ఘనంగా స్వాగత వేడుకలు






**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 11:** శ్రీ వాగ్దేవి జూనియర్ & ఒకేషనల్ కళాశాలల స్వాగత వేడుకలు సుమంగళి ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగాయి. చైర్మన్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే లక్ష్యమని అన్నారు.

## ఇండో పాఠశాలలో 70వ ఎస్జీఎఫ్ మండల స్థాయి కబడ్డీ ఎంపికలు

**కబడ్డీ బరిలో విద్యార్థుల ఉత్సాహభరిత ప్రతిభా ప్రదర్శన**

**క్రీడలతోనే విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం: ఎంఈవో**







**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్11:** ఫరూక్‌నగర్ మండలంలోని ఇండో పాఠశాలలో 70వ ఎస్జీఎఫ్ మండల స్థాయి బాలబాలికల కబడ్డీ క్రీడా ఎంపికలు గురువారం ఉత్సాహంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారి టి. మనోహర్ ప్రారంభించారు. షాద్‌నగర్ నియోజకవర్గంలోని వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 700 మంది క్రీడాకారులు పాల్గొని ప్రతిభను ప్రదర్శించారు. ప్రభుత్వ, జడ్పీహెచ్‌ఎస్, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. అండర్-14 బాలికల విభాగంలో ప్రథమ బహుమతి ం+ఔ=ూ కమ్మదనం, వీజీూ మొగిలిగిద్ద ద్వితీయ స్థానాల్లో నిలిచాయి. అండర్-17 బాలికల విభాగంలో ంవీ=×జూ నాగులపల్లి ప్రథమ బహుమతి, వీజీూ మొగిలిగిద్ద ద్వితీయ స్థానంలో నిలిచాయి. క్రీడాకారులకు అవసరమైన వసతులను ఇండో పాఠశాల యాజమాన్యం కల్పించింది. విజేతలకు పాఠశాల సహకారంతో బహుమతులు అందజేశారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఎంఈవో సూచించారు. క్రీడలతో శారీరక దారుఢ్యంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండో స్కూల్ చైర్మన్ సాగర్ చిన్నబాతిని, డైరెక్టర్ ప్రభాకర్, వైస్ ప్రిన్సిపాల్ సాయికిరణ్, వంశీధర్ రెడ్డి, ఎస్జీఎఫ్ మాజీ కార్యదర్శి ఏ. రాజశేఖర్‌రెడ్డి, జోనల్ కార్యదర్శి వి. బాలయ్య, డీడీ సల్మాన్‌రాజు, పీడీలు, పీఈటీలు పాల్గొన్నారు.

# వినాయక చవితికి పోలీస్ శాఖ ముందస్తు హెచ్చరికలు




**తొలిఅక్షరం/నెల్లికుదురు సెప్టెంబర్ 11:** నెల్లికుదురు మండలం కేంద్రంలో పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో నెల్లికుదురు మండలం వినాయక ఉత్సవ కమిటీ కార్యనిర్వాహకులకు నిర్వహించి తగు సూచనలు చేయడం జరిగింది. ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా వినాయక చవితి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని కోరుతున్నాము. దీనికి ప్రజలందరూ ఈ క్రింది నియమాలను తప్పనిసరిగా పాటించాలి. 1. మండపాల అనుమతులు:ప్రతి గ్రామంలో, ప్రతి కాలనీలో వినాయక మండపం ఏర్పాటు చేసే నిర్వాహకులు తప్పనిసరిగా ముందుగా మరిపెడ పోలీస్ స్టేషన్ కు వచ్చి అనుమతి పత్రం తీసుకోవాలి. అనుమతి లేని మండపాలను అనుమతించబోము. 2. విద్యుత్ మరియు3. భద్రత:మండపాల దగ్గర విద్యుత్ వైర్లు వేలాడకుండా జాగ్రత్త వహించాలి. చిన్న పిల్లలు వైర్లను ముట్టుకోకుండా చూడాలి. ప్రతి మండపం వద్ద తప్పనిసరిగా ఒక అగ్నిమాపక బకెట్ (ఇసుక/నీరు) ఉంచాలి. 3. శబ్ద కాలుష్యం లౌడ్ స్పీకర్లు):సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం రాత్రి 10 గంటల తర్వాత డీజేలు, లౌడ్ స్పీకర్లు కట్టివేయాలి. అధిక శబ్దంతో ప్రజలకు, వృద్ధులకు, చిన్న పిల్లలకు ఇబ్బంది కలిగించరాదు. నిబంధనలు అతిక్రమిస్తే కేసులు నమోదు చేయబడును. 4. శాంతి భద్రతలు:ఉత్సవాల పేరుతో ఎవరైనా మద్యం సేవించి గొడవలు పడితే, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. మండపాల వద్ద మహిళలు, చిన్న పిల్లల పట్ల అసభ్యంగా ప్రవర్తించినా, దొంగతనాలు చేసినా ఉపేక్షించేది లేదు. ప్రతి మండపం వద్ద సి. సి. కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే మంచిది. 5. పర్యావరణ పరిరక్షణ:దయచేసి ప్లాస్టర్ ఆఫ్ పారిస్ పిఓపి విగ్రహాలను వాడవద్దు. మన చెరువులను కాపాడేందుకు మట్టి గణపతులనే ప్రతిష్ఠించండి. రంగులలో కెమికల్స్ లేనివి వాడండి. 6. నిమజ్జనం రోజు నియమాలు:నిమజ్జన ఊరేగింపులో పైకి ఎక్కి డ్యాన్స్ చేయడం, ట్రాక్టర్లు, డీసీఎం లపై ప్రమాదకరంగా కూర్చోవడం చేయవద్దు. నిమజ్జనానికి పోలీస్ వారు కేటాయించిన రూట్ లోనే వెళ్లాలి. చెరువుల వద్ద లోతుగా ఉన్న ప్రదేశాల్లోకి వెళ్లవద్దు. ఈత రాని వారు నీళ్లలోకి దిగవద్దు. 7. మీ సహకారం:మీ గ్రామంలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా, ఏదైనా గొడవ జరిగినా వెంటనే డయల్ 100 కు లేదా నెల్లికుదురు ఎస్.ఐ. కరుణాకర్ కి, స్టేషన్ కు సమాచారం అందించండి. నెల్లికుదురు మండలంలో వినాయక చవితి ఉత్సవాలు ఎటువంటి సంఘటనలు లేకుండా ప్రశాంతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాము. పాటించవలసిన నియమాలు: 1. వినాయక మండపాల ఏర్పాటుకు తప్పనిసరిగా పోలీస్ స్టేషన్ లో అనుమతి తీసుకోవాలి. 2. రోడ్లపై ట్రాఫిక్ కు ఇబ్బంది కలగకుండా మండపాలు ఏర్పాటు చేయాలి. 3. డి.జె లు అధిక శబ్దంతో పెట్టరాదు. సుప్రీం కోర్టు నిబంధనల ప్రకారం రాత్రి 10 గంటల తర్వాత లౌడ్ స్పీకర్లు నిషేధం. 4. మట్టి గణపతులనే ప్రతిష్టించి, పర్యావరణాన్ని కాపాడండి. 5. నిమజ్జనం రోజున మద్యం సేవించి వాహనాలు నడపరాదు, గొడవలకు దూరంగా ఉండాలి. 6)ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా వెంటనే 100 కు లేదా మరిపెడ పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వగలరు. ప్రజలందరూ పోలీస్ వారికి సహకరించి ఉత్సవాలను విజయవంతం చేయగలరని కోరుతున్నాము. ఎస్సై కరుణాకర్ చెప్పడం జరిగింది.

# రేగుల గ్రామంలో వైభవంగా 9వ పోషణమాస వేడుకలు

**- మన అంగన్వాడీ - మన బాధ్యత కార్యక్రమం దిగ్విజయం**

**తొలి అక్షరం/ కొడకండ్ల సెప్టెంబర్ 11:** రేగుల గ్రామంలో 9వ పోషణమాస కార్యక్రమంలో భాగంగా మన అంగన్వాడీ - మన బాధ్యత అనే ముఖ్య ఉద్దేశంతో ప్రత్యేక విజ్ఞాన రహిత అవగాహన సదస్సు మరియు సాంప్రదాయ కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. పిల్లలు, గర్భిణులు, బాలింతల ఆరోగ్యం మరియు పోషకాహార భద్రతపై సమాజంలో భాగస్వామ్యం పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం రూపుదిద్దుకుంది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పోషకాహార లోపం అనేది లేకుండా చేయడమే మన అందరి ప్రాథమిక బాధ్యత. గర్భధారణ సమయం నుండి మూడేళ్ల వయస్సు వరకు పిల్లల ఎదుగుదలకు సరైన పోషకాహారం అందించడం ఎంతైనా అవసరం. ముఖ్యంగా మన అంగన్వాడీ కేంద్రాలు గ్రామంలోని ప్రతి కుటుంబానికి ఆరోగ్యకరమైన సమాచారాన్ని, పౌష్టికాహారాన్ని అందించే ముఖ్యమైన వేదికలుగా పనిచేస్తున్నాయి. గ్రామ పంచాయతీ తరఫున అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి, పరిసరాల పరిశుభ్రతకు మరియు మౌలిక వసతుల కల్పనకు మేము



ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తాం. మన గ్రామాన్ని 'పోషణ లోపం లేని గ్రామంగా' మార్చడానికి ప్రతి ఒక్కరూ చేతులు కలపాలి" అని పిలుపునిచ్చారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారీరక వికాసం తో పాటు మానసిక వికాసానికి పోషకాహారమే పునాది. చిన్నతనంలో సరైన పౌష్టికాహారం లభిస్తేనే పిల్లలు పాఠశాలల్లో చదువుపై సరిగ్గా దృష్టి సారించగలరు. ప్రోటీన్లు అధికంగా ఉండే పప్పు ధాన్యాలు, గుడ్లు, పాలు, ఆకుకూరలు, మొలకెత్తిన గింజలు మరియు స్థానికంగా లభించే పండ్లను ప్రతిరోజూ పిల్లల ఆహారంలో భాగం చేయాలి. ప్రాథమిక విద్యతో పాటు చిన్నారుల్లో ఆరోగ్యకరమైన అలవాట్లను పెంపొందించడంలో అంగన్వాడీ వ్యవస్థ, ప్రాథమిక పాఠశాలలు కలిసికట్టుగా పనిచేస్తాయి. తల్లిదండ్రులు జంక్ ఫుడ్‌కు దూరంగా ఉంచి, ఇంట్లోనే లభించే పోషక విలువలున్న ఆహారాన్ని పిల్లలకు అలవాటు



చేయాలి" అని వివరించారు. కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు సాంప్రదాయబద్ధంగా శ్రీమంతం వేడుకలు నిర్వహించి, వారికి పోషకాహార ప్రాముఖ్యతను వివరించారు. అలాగే చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం చేయించి విద్యాభ్యాసానికి శ్రీకారం చుట్టారు. అంగన్వాడీ సిబ్బంది ఆధ్వర్యంలో ప్రోటీన్లు అధికంగా ఉండే ఆహార పదార్థాల ప్రదర్శన (ఫుడ్ ఎగ్జిబిషన్) ఏర్పాటు చేసి, రోజూవారీ ఆహారంలో తీసుకోవాల్సిన విటమిన్లు, ప్రోటీన్ల వివరాలను తల్లులకు ప్రత్యక్షంగా చూపించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గారు, గ్రామ పంచాయతీ కార్యదర్శి గారు, ఐసిడిఎస్ సూపర్ వైజర్ సరళ మేడం, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా వర్కర్లు, వివో కార్యదర్శి , తల్లులు, చిన్నారులు మరియు గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సమాజంలో అత్యున్నతమైనది ఉపాధ్యాయ వృత్తి.

**ప్రాథమిక పాఠశాల కంబాలపల్లి ఉపాధ్యాయులకు విద్యార్థుల తల్లిదండ్రులచే ఘన సన్మానం**

**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 11:** సమాజంలో అత్యుత్తమైనది ఉపాధ్యాయ వృత్తి అని ఇన్చార్జి జిల్లా విద్యాశాఖ అధికారి మందుల శ్రీరాములు అన్నారు. శుక్రవారం మండలంలోనిప్రాథమిక పాఠశాల కంబాలపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల సమక్షంలో పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం చేశారు. ఈ సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఇంచార్జ్ జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ మందుల శ్రీరాములు మాట్లాడుతూ ఉపాధ్యాయులను విద్యార్థిని విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు సన్మానించడం ఉపాధ్యాయులకు గొప్ప వరమని ఇలాంటి అవకాశం కొందరికే దక్కుతుందని, ఆ అవకాశం వీరికి దక్కడం గొప్ప అదృష్టంగా భావించాలని అన్నారు. గ్రామంలో విద్యార్థిని విద్యార్థులకు చక్కని విద్యాభ్యాసాన్ని మరియు విద్యార్థులను సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తు వారిని ఉన్నతులుగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులకు




విద్యార్థిని విద్యార్థులకు తల్లిదండ్రులే ముందుకు వచ్చి ఉపాధ్యాయులను సన్మానించడం జరిగిందని వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఉపాధ్యాయులు అంకితభావంతో కృషి చేస్తున్నారని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ సూచనల మేరకు విద్యాశాఖ బలోపేతం చేస్తూ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ఆదేశాల మేరకు అన్ని విద్యాసంస్థలలో ఇంగ్లీష్ ప్రావీణ్యత, ప్రతి సబ్జెక్టుపై పట్టు వచ్చే విధంగా ప్రత్యేక తరగతులు, నిర్వహిస్తూ, పక్క డైట్ మెనూ ప్రకారం రుచికరమైన ఆహారాన్ని అందించడం జరుగుతుందని, అత్యుత్తమ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో ఉన్నారని, నూతన టెక్నాలజీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డిజిటల్ తరగతుల ద్వారా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్య బోధనలు సాగుతున్నాయని, కావున జిల్లా ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ఉన్నత భవిష్యత్తు కోసం ముందుకు రావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఓ శ్రీనివాసరావు, జెడి అనసూయ, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, హార్టికల్చర్ అధికారి మరియన్న, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గిరిజ, తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా అధ్యక్షులు కొలిశెట్టి సత్యనారాయణ, కంబాలపల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఉప్పలయ్య, సన్మాన గ్రహీతలు ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి ఉపాధ్యాయులు ఆవునూరి రవి, ఆర్ రాధిక, సిహెచ్ శ్రీజ, కవిత, మమత మరియు విద్యార్థిని విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు అచ్చ ప్రశాంత్, సందు సురేష్, కారింగుల రాజశేఖర్, లావణ్య , అబ్దుల్ హైమద్, పెద్ద మాముల నాగరాజు, విద్యార్థిని విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బాలింతలకు పోషకాహారం పై అవగాహన

**తొలి అక్షరం/మిర్యాలగూడ సెప్టెంబర్11వేములపల్లి:** మండలంలోని బుగ్గవాయిగూడెం అంగన్వాడి కేంద్రంలో పోషణ మాస కార్యక్రమంలో భాగంగా బాలింతలకు పోషకాహారం పై అవగాహన కల్పించారుసూపర్వైజర్ పరిమి రజని మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు బాలింతలు భోజనంలో చిరుధాన్యాలు పప్పులు ఆకుకూరలు పాలు గుడ్లు ఉండేలా చూసుకోవాలని అన్నారు, అప్పుడే పిల్లలు గర్భిణీలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ కే రోజా చిన్నపిల్లల తల్లులు అంగన్వాడీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# క్యాన్సర్ శస్త్రచికిత్సల్లో విప్లవాత్మక మార్పులు

**ఆధునిక సాంకేతికతతో మరింత ఖచ్చితమైన చికిత్స**
**సీనియర్ శస్త్ర చికిత్స నిపుణుడు డా. రాజేష్ గౌడ్**
**హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ ఆధ్వర్యంలో షాద్ నగర్‌లో విలేకరుల సమావేశం**




**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 11:** క్యాన్సర్ శస్త్రచికిత్స రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం విప్లవాత్మక మార్పులకు దారితీస్తోందని సీనియర్ శస్త్ర చికిత్స నిపుణుడు, రోబోటిక్ శస్త్ర వైద్యుడు డా. రాజేష్ గౌడ్ అన్నారు. క్యాన్సర్‌ను తొలగించడంతో పాటు రోగి జీవన నాణ్యతను కాపాడటమే ఆధునిక చికిత్సల ప్రధాన లక్ష్యమని తెలిపారు. హైటెక్ సిటీ యశోద ఆసుపత్రి ఆధ్వర్యంలో గురువారం షాద్‌నగర్‌లోని దేవి గ్రాండ్ సమావేశ హాల్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గత దశాబ్ద కాలంలో క్యాన్సర్ చికిత్సలో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు. రోబోటిక్ శస్త్రచికిత్స ద్వారా చిన్న రంధ్రాల ద్వారా ఆపరేషన్లు నిర్వహించే అవకాశం ఉండటంతో రోగులకు తక్కువ నొప్పి, తక్కువ రక్తనష్టం, చిన్న మచ్చలు, త్వరగా కోలుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. మహిళల్లో గర్భాశయ, అండాశయ క్యాన్సర్లతో పాటు రొమ్ము క్యాన్సర్ చికిత్సలోనూ ఆధునిక పద్ధతులు ఉపయోగపడుతున్నాయని చెప్పారు. ప్రోస్టేట్, మూత్రాశయ, మూత్రపిండాల క్యాన్సర్ల చికిత్సలోనూ రోబోటిక్ శస్త్రచికిత్సలు కీలకంగా మారుతున్నాయని అన్నారు. మూత్రపిండ క్యాన్సర్‌లో కణితి ఉన్న భాగాన్ని మాత్రమే తొలగించి ఆరోగ్యకరమైన భాగాన్ని కాపాడే అవకాశం ఉంటుందని వివరించారు. పెద్దపేగు, మలద్వార, ఊపిరితిత్తుల క్యాన్సర్ల చికిత్సలోనూ చిన్న కోతలతో శస్త్రచికిత్సలు నిర్వహించే ఆధునిక విధానాలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ప్రత్యేక కాంతి సహాయంతో క్యాన్సర్ ప్రభావిత కణజాలం, శోషరస మార్గాలను గుర్తించే సాంకేతికతతో శస్త్రచికిత్సల్లో మరింత ఖచ్చితత్వం సాధించే అవకాశం ఉందన్నారు. కృత్రిమ మేధస్సు, ఆధునిక సాంకేతికతలతో భవిష్యత్తులో క్యాన్సర్ చికిత్స మరింత సమర్థవంతంగా మారుతుందని డాక్టరు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆసుపత్రి ప్రతినిధులు లలిత్ శర్మ, దయశ్వర్ తదితరులు ఉన్నారు.

# రైతులకు 24 గంటల కరెంటు సక్రమంగా అందించాలి: బిజెపి డిమాండ్

**కోతలు లేకుండా వ్యవసాయానికి నిరంతర విద్యుత్ ఇవ్వాలి: వేములపల్లి మండల శాఖ**



**తొలి అక్షరం/మిర్యాలగూడ ,సెప్టెంబర్ 11:** వేములపల్లి మండల కేంద్రంలో లోని విద్యుత్ ఏఈ కార్యాలయానికి రైతులకు 24 గంటల కరెంటు సక్రమంగా అందించాలని బిజెపి నాయకులు డిమాండ్ చేస్తూ వినతి పత్రం అతికించారుమరియు రైతుల కేబుల్ వైర్ల దొంగతనాలపై నిఘ పెంచాల్సిందిగా వేములపల్లి మండల ఎస్సై వెంకటేశ్వర్లు గారికి వినతి పత్రం ఇచ్చారు ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు పెదమం భరత్ మాట్లాడుతూ పంట పొలాలకు ఇరిగేషన్ లిఫ్ట్ లకు కరెంట్ కోతలతో చేతికి అందిన పంట ఎండిపోవడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.మండల విద్యుత్ కార్యాలయంలో మధ్యాహ్నం 12 గంటలకు ఏ అధికారి కూడా అందుబాటులో ఉండడం లేరు అని అందువల్ల విద్యుత్ కార్యాలయానికి వినతి పత్రం అతికించామని రాష్ట్ర ప్రభుత్వం 24 గంటల విద్యుత్ సరఫరాలు చేస్తున్నామని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించినప్పటికీ రైతులకు కనీసం పూర్తిస్థాయిలో 10 గంటలకు కూడా అందడం లేదని విద్యుత్ కోతలతో రైతులు గోస పడుతున్నారని ప్రభుత్వ హామీ ప్రకారం 24 గంటల విద్యుత్ సరఫరా చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ రైతుల పక్షాన ఉద్యమాలకు సిద్ధమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా సామామూర్తి,కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు చల్లమల్ల సీతారాం రెడ్డి సత్యనారాయణ, పెదమాం వెంకన్న, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి పందిరి భాగ్యమ్మ బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు బుల్లెద్దు లవయ్య, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నిమ్మల జాన్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు పెదమాం ప్రసాద్,పగిడిపల్లి సోమయ్య,మండల యువ నాయకులు ఇరుగు దిండ్ల నరేష్,పేరం విలేకర్ ఆలకుంట్ల మధు, భూత అధ్యక్షులు కేతనపల్లి భూపాల్ రెడ్డి, కోట్ల శంకర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి,మహేష్, శేఖర్, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడకు 25 ఏళ్ల తాగునీటి భరోసా.. భవిష్యత్ అవసరాలకు పక్కా ప్రణాళిక

**పెద్దేవులపల్లి చెరువు వద్ద ఫిల్టర్ బెడ్ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, కమిషనర్ శ్రీజారెడ్డి**



**తొలి అక్షరం/మిర్యాలగూడ సెప్టెంబర్11:** మిర్యాల గూడ పట్టణ ప్రజలకు రాబోయే 25 సంవత్సరాల వరకు తాగునీటి సమస్య లేకుండా శాశ్వత పరిష్కారం కల్పించే దిశగా చేపడుతున్న పనుల్లో భాగంగా పెద్దేవులపల్లి చెరువు వద్ద జరుగుతున్న ఫిల్టర్ బెడ్ పనులను మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ పరిశీలించారు.ఈ సందర్భంగా పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని, పనులను నాణ్యతా ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. పట్టణ ప్రజలకు భవిష్యత్‌లో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు పట్టణంలోని ప్రస్తుత తాగునీటి సరఫరా పరిస్థితిని సమీక్షించడంతో పాటు భవిష్యత్‌లో పెరగనున్న నీటి అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల అభివృద్ధిపై దృష్టి సారించాలి. నీటి నిల్వ సామర్థ్యం పెంపు, పైప్‌లైన్‌ల విస్తరణ, లీకేజీల నివారణ, అవసరమైన చోట కొత్త నీటి వనరుల అభివృద్ధి వంటి చర్యలు చేపట్టాల్సి ఉంది.వేసవి కాలంలో నీటి కొరత ఏర్పడకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించడంతో పాటు ప్రతి ఇంటికీ నిరంత రాయంగా నాణ్యమైన తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు రాబోయే తరాల తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఇప్పటి నుంచే పక్కా ప్రణాళిక అమలు చేస్తే మిర్యాలగూడ పట్టణానికి దీర్ఘకాలికంగా తాగునీటి భద్రత కల్పించే అవకాశం ఉంటుంది మున్సిపల్ కమిషనర్ శ్రీజారెడ్డి మున్సిపల్ ఏఈ నవీన్ జిల్లా నాయకులు దేశిడి శేఖర్ రెడ్డి కాంట్రాక్టర్లు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మట్టితోనే కాదు.. ఆకులతోనూ వినాయకుడు!

**- విజ్ఞాన హైస్కూల్ విద్యార్థుల అద్భుత ఆవిష్కరణ.. పర్యావరణ హితమే లక్ష్యం**



**తొలి అక్షరం/ఇనుగుర్తి సెప్టెంబర్ 11:** ఇనుగుర్తి: వినాయక చవితి సందర్భంగా ఇనుగుర్తి మండల కేంద్రంలోని విజ్ఞాన హైస్కూల్‌లో విద్యార్థులకు ముందస్తుగా వినూత్న అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వినాయకుడి విగ్రహాలను పర్యావరణానికి హాని కలిగించే పదార్థాలతో కాకుండా మనకు అందుబాటులో ఉండే మట్టితో తయారు చేసుకోవచ్చని విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. అంతేకాదు.. మన చుట్టుపక్కల సహజంగా లభించే ఆకులతో కూడా వినాయకుడి రూపాన్ని సృజనాత్మకంగా తయారు చేయవచ్చని విద్యార్థులు తమ ప్రతిభతో చూపించారు. చిన్న వయసులోనే పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ఆకట్టుకుంది.ఈ సందర్భంగా ఓ చిన్నారి ఎంతో అమాయకంగా, ఉత్సాహంగా తాను రూపొందించిన వినాయకుడి ఆవిష్కరణను చూపిస్తూ వివరించిన తీరు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చిన్న చేతులతో పెద్ద సందేశం.. ప్రకృతిని కాపాడుతూ పండుగను జరుపుకోవాలనే చక్కటి ఆలోచనను విద్యార్థులు అందించారు.

# ఎస్‌జీఎఫ్ వాలీబాల్‌లో ఇండియన్ హైట్స్ విద్యార్థుల సత్తా

**• తాలూకా స్థాయి పోటీలకు షాద్‌నగర్ ఇండియన్ హైట్స్ జట్టు ఎంపిక**



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్11:** క్రీడల్లోనూ తమ ప్రతిభను చాటుకుంటూ ఇండియన్ హైట్స్ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. షాద్‌నగర్ మినీ స్టేడియంలో నిర్వహించిన 70వ ఎస్‌జీఎఫ్ మండల స్థాయి అండర్-14 బాలుర వాలీబాల్ పోటీల్లో ఇండియన్ హైట్స్ జట్టు అద్భుత ప్రదర్శనతో విజేతగా నిలిచింది. దీంతో తాలూకా స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైంది. మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 350 మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొనగా.. ఇండియన్ హైట్స్ జట్టు సమష్టి కృషి, క్రమశిక్షణ, పట్టుదలతో ఆటను కొనసాగించింది. ప్రత్యర్థి జట్లను దీటుగా ఎదుర్కొంటూ అద్భుతమైన ఆటతీరును ప్రదర్శించి విజేతగా నిలిచింది. విద్యార్థుల ప్రతిభతో పాఠశాలకు మంచి పేరు రావడంతో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.విజయం సాధించిన క్రీడాకారులను పాఠశాల చైర్మన్ భువనేశ్వర్ ద్రాక్షాయణి, డైరెక్టర్లు, ప్రిన్సిపల్ అభినందించారు. విద్యార్థులకు ట్రోఫీ అందించి మరింత ఉత్సాహాన్ని కల్పించారు. చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులను ప్రోత్సహించేందుకు పాఠశాల యాజమాన్యం ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. తాలూకా స్థాయిలోనూ ఇదే స్ఫూర్తితో ఆడి విజయం సాధించి, భవిష్యత్‌లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.క్రీడాకారులకు శిక్షణ అందించిన పీఈటీలు రవికుమార్, దేవిని కూడా యాజమాన్యం అభినందించింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ భువనేశ్వర్ ద్రాక్షాయణి, డైరెక్టర్లు మహేష్, విశ్వేశ్వర్, జగదీశ్వర్, ప్రిన్సిపల్ సునీత, పీఈటీలు రవికుమార్, దేవి తదితరులు పాల్గొన్నారు.

# నందిగామ వార్డు మెంబర్ల సంఘం ఉపాధ్యక్షుడిగా జెట్ట నాగేష్

**- మోత్కూల గూడ గ్రామ నాయకులు ఘనంగా సత్కరించారు**



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 11:** నందిగామ మండలం వార్డు మెంబర్ల సంఘం ఉపాధ్యక్షుడిగా మోత్కూలగూడ గ్రామానికి చెందిన జెట్ట నాగేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలంలోని వార్డు మెంబర్లు ఏకగ్రీవంగా ఆయనను ఎన్నుకున్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నాగేష్‌కు పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామ నాయకులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మోత్కూలగూడ గ్రామ సర్పంచ్ జెట్ట లావణ్య రమేష్, ఉపసర్పంచ్ వానరసి నరసింహులు, మాజీ సర్పంచ్ వానరసి ఎల్లమ్మ నరసింహులు,వార్డు సభ్యులు హనుమంతు లక్ష్మమ్మ, సంతోష మహేష్, బిర్లా మహేష్ నాయకులు నాగేష్‌ను ఘనంగా సన్మానించారు. వార్డు సభ్యుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని వారు సూచించారు. గ్రామాల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో వార్డు సభ్యుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. తనపై నమ్మకం ఉంచి ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్న వార్డు సభ్యులకు నాగేష్ కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో సంఘం బలోపేతానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

# వార్డు మెంబర్ల హక్కుల కోసం ఐక్య పోరాటం

**• షాద్‌నగర్ నియోజకవర్గం వార్డు మెంబర్ల సంఘం అధ్యక్షుడు మామిడిపల్లి శ్రీకాంత్ యాదవ్ • వార్డు మెంబర్ల సమస్యల పరిష్కారానికి కార్యాచరణ**



**తొలి అక్షరం/షాద్ నగర్,సెప్టెంబర్ 11:** వార్డు మెంబర్ల సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడుతామని షాద్‌నగర్ నియోజకవర్గం వార్డు మెంబర్ల సంఘం అధ్యక్షుడు మామిడిపల్లి శ్రీకాంత్ యాదవ్ అన్నారు. నియోజకవర్గ అధ్యక్షుడిగా ఎన్నికైన శ్రీకాంత్ యాదవ్‌ను మండలంలోని వార్డు మెంబర్లు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో వార్డు మెంబర్లు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్నప్పటికీ తగిన గుర్తింపు, ప్రోత్సాహం లభించడం లేదన్నారు. వార్డు మెంబర్ల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. వార్డు మెంబర్లకు గౌరవ వేతనం అందించడంతో పాటు వారి కుటుంబాలకు హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనుల శిలాఫలకాలపై వార్డు మెంబర్ల పేర్లను తప్పనిసరిగా నమోదు చేయాలని డిమాండ్ చేశారు. హక్కుల సాధన కోసం అవసరమైతే ఉన్నతాధికారులను కలిసి సమస్యలను వివరించి, అవసరమైన సందర్భాల్లో ఆందోళనలు చేపడతామని శ్రీకాంత్ యాదవ్ స్పష్టం చేశారు. వార్డు మెంబర్లంతా ఐక్యంగా ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# కేబుల్ దొంగలపై నిఘా పెంచాలి: భరత్



**తొలి అక్షరం/మిర్యాలగూడ సెప్టెంబర్ 11:** వేములపల్లి: వ్యవసాయ పొలాల దగ్గరి కరెంటు కేబులు దొంగలించే దొంగలపై నిఘా పెట్టాలని వేములపల్లి ఎస్సై వెంకటేశ్వర్లకు బిజెపి మండల అధ్యక్షుడు పెదమం భరత్ వినతి పత్రం అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ వేములపల్లి బుగ్గబాయి గూడం తిమ్మారెడ్డి గూడెం అన్నపురెడ్డిగూడెం గ్రామాలలోని వ్యవసాయ పొలాల దగ్గర మోటర్ కేబుల్స్ దొంగలించే దొంగలు ఎక్కువయ్యారని అన్నారు, పంట పొలాలు చేతికి వచ్చే సమయంలో కరెంటు వైర్లు కట్ చేయడంతో నీళ్లు లేక పొలాలు ఎండిపోతున్నాయి అని అన్నారు ఈ దొంగలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వ్యవసాయ పొలాలను రక్షించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్ర సాంబమూర్తి రాష్ట్ర నాయకులు చెల్లమల్ల సీతారామరెడ్డి సత్యనారాయణ వెంకన్న మహిళా మృత్ జిల్లా ప్రధాన కార్యదర్శి పందిరి భాగ్యమ్మ బిజెపి నాయకులు బుల్లెద్దు లబయ్య జాన్ రెడ్డి ప్రసాద్ పగిడిపల్లి సోమయ్య నరేష్ విలేకర్ మధు భూపాల్ రెడ్డి శంకర్ రెడ్డి ప్రసాద్ రెడ్డి మహేష్ శేఖర్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నెల్లికుదురు సమరానికి 78 ఏళ్లు: నిజాం గుండెల్లో బడబాగ్ని!

**ఏడు దశాబ్దాల క్రితం నిరంకుశ రజాకార్ల గుడారాలను పెకలించిన**

**సాయుధ పోరాట యోధులు**

**నైనాల సమావేశం నుండి నెల్లికుదురు దాడి వరకు.. రజకార్లు, దొరల అన్యాయాలపై తిరగబడ్డ కమ్యూనిస్టు వీరులు**

**ఎండు మిరపకాయ పొగతో శత్రుమూకల ఊపిరి తీసి, పోలీసు క్యాంపును హస్తగతం చేసుకున్న వినూత్న వ్యూహం**

**1948 సెప్టెంబరు 11న మహబూబాబాద్ నేలపై విరిసిన విప్లవ తేజం.. నేటికీ సజీవంగా నాటి వీరుల పోరాట జ్ఞాపకాలు**

**తొలి అక్షరం/నెల్లికుదురు రాష్ట్ర బ్యూరో సాంబ సెప్టెంబర్ 11:** తెలంగాణ నేల మీద స్వేచ్ఛా వాయువులు పీల్చేందుకు ఎందరో వీరులు తమ ప్రాణాలను పణంగా పెట్టి సాగించిన సాయుధ పోరాట చరిత్రలో మహబూబాబాద్ తాలూకాలోని 'నెల్లికుదురు పోలీస్ స్టేషన్ దాడి' ఒక సువర్ణాక్షరం. 1947 ఆగస్టు 15న దేశమంతటా స్వాతంత్ర్య భానుడు వెలుగులు నింపినా, హైదరాబాద్ సంస్థానం మాత్రం నిజాం నిరంకుశత్వంలో నలిగిపోయింది. నెల్లికుదురు బంజారుదారు జానీమియా నాయకత్వంలో రజాకార్లు, పోలీస్ అధికారులు, దొరలు ఏకమై 50 గ్రామాల ప్రజలను దోపిడీలు, అత్యాచారాలు, హత్యలతో తీవ్రంగా పీడించేవారు. అనేకమంది కమ్యూనిస్టు కార్యకర్తలను ప్రాణాలతోనే అగ్నికి ఆహుతి చేసిన ఆ రాక్షసత్వానికి వ్యతిరేకంగా, ప్రజలకు విముక్తి కల్పించేందుకు కమ్యూనిస్టు పార్టీ పోరాట భేరి మోగించింది. **నైనాల సమావేశం.. దాడికి వ్యూహరచన!** ప్రజల్లో పెల్లుబికిన ద్వేషాన్ని ఆసరాగా చేసుకుని, మహబూబాబాద్ తాలూకా ముఖ్య నాయకత్వమైన లితీగల సత్యనారాయణరావు, మంచికంటి రాంకిషన్‌రావు, రాయం రాజిరెడ్డి, బి. నరసింహారెడ్డి, దొడ్డెట్ పుల్లయ్య, తమ్మెర వెంకటరామనర్సయ్య, పీసల్ల వెంకటరామయ్య, వాసిరెడ్డి కృష్ణారెడ్డి, చిర్ర లింగయ్య, చెన్నబోయిన కమలమ్మ, దండేంపల్లి వెంకయ్య, చట్ల యాకయ్య, పేరుమాండ్ల నర్సయ్య, మాదటి వెంకటయ్య, ఆకుల కట్టమల్లులి అంతా కలిసి 1948 సెప్టెంబరు 11న నైనాల గ్రామంలో అత్యవసరంగా సమావేశమయ్యారు. నెల్లికుదురు పోలీస్, రజాకార్ల క్యాంపుపై దాడి చేయాలని అక్కడ ఏకగ్రీవంగా నిర్ణయించారు. **పోలీసుల గుడారాలకు నిప్పు.. నీరు అందకుండా దిగ్బంధం!**



అనుకున్నదే తడవుగా సాయుధ దళాలు నెల్లికుదురు సమీపానికి చేరుకుని కాల్పులు ప్రారంభించాయి. పోలీసులు సైతం ఎదురుకాల్పులు జరపడంతో ఇరువర్గాల నడుమ తెల్లవారుజాము వరకు హోరాహోరీ పోరు సాగింది. లిరాయం కొండల్ రెడ్డిలి నాయకత్వంలో ప్రత్యేక శిక్షణ పొందిన దళాలు గ్రామాల వైపు నుంచి వచ్చి క్యాంప్‌పై మెరుపు దాడి చేశాయి. శత్రువులకు తాగునీరు అందకుండా కుండలను పగలగొట్టారు. నిజాం పోలీసులు రక్షణ పొందుతున్న గుడిసెలకు నిప్పంటించారు. రాతిగోడలు, మర్రిచెట్లను రక్షణగా మలుచుకుని సాయుధ దళాలు జరిపిన దాడిలో క్యాంప్ బంగ్లా కొంత భాగం కూలిపోయింది. **మిరప ఘాటుతో శత్రువు ఊపిరి తీసి!** ఆధునిక ఆయుధాలు లేకపోయినా మన దళ సభ్యులు ప్రదర్శించిన వినూత్న వ్యూహం



శత్రువులను కోలుకోలేని దెబ్బతీసింది. పాతకాయల బుర్రల్లో ఎండు మిరపకాయలను పెట్టి పెద్ద ఎత్తున నిప్పు రాజేశారు. దట్టంగా అలుముకున్న మిరపకాయల ఘాటు పొగతో పోలీసులకు ఊపిరి ఆడలేదు. దిక్కుతోచని స్థితిలో పోలీస్ సుబేదార్ తమ దళం లొంగిపోయినట్లు ప్రకటించారు. వెంటనే దళ సభ్యులు క్యాంప్‌లోకి వెళ్లి రైఫిళ్లు, ఇతర ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. నెల్లికుదురు నేలపై ఆ రోజు ఎగసిన ఈ విప్లవ జ్వాల, తదనంతరం సాగిన సాయుధ పోరాటానికి నూతన ఉత్సాహాన్ని, కొండంత ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చింది. రజాకార్ల గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన ఈ వీరగాథ జరిగి నేటికి సరిగ్గా 78 ఏళుపూర్తయినా, ఆ అమరుల త్యాగాలు నేటికీ మన గుండెల్లో సజీవంగా భాసిల్లుతున్నాయి!

---

# ఆర్మీ ఆర్మరీ దోపిడీ కేసు ఆపరేషన్ సక్సెస్




**● పక్కా సమాచారంతో దాడులు..భారీగా ఆయుధాల రికవరీ ● స్పెషల్ టీమ్స్‌ను అభినందించిన డీజీపీ సి.వి.ఆనంద్**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్11:** సికింద్రాబాద్ బోల్లారంలోని 20 బిఎన్ మద్రాస్ రెజిమెంట్ ఆర్మీ క్యాంప్ నుంచి భారీ ఎత్తున అత్యంత ప్రమాదకరమైన ఆయుధాలు,మందుగుండు సామగ్రి మాయమైన తీవ్రమైన కేసును తెలంగాణ పోలీసులు అత్యంత సమర్థవంతంగా ఛేజ్ చేశారు.ఈ ఆపరేషన్‌ను పర్యవేక్షించిన డీజీపీ దర్యాప్తును వేగవంతం చేసి నిందితుడిని పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన ప్రత్యేక బృందాలను,పోలీసు అధికారులను అభినందించారు.తిరుమలగిరి డివిజన్ ఏసీపీ జి. రమేష్ నేతృత్వంలో బోల్లారం పోలీసులు, హైదరాబాద్ సిటీ టాస్క్ ఫోర్స్,మల్కాజ్‌గిరి కమిషనరేట్ ఎస్ఓటీ బలగాలు సంయుక్తంగా నిర్వహించిన ఈ మెరుపు ఆపరేషన్‌లో నిందితుడైన మాజీ హవిల్దార్ ఉప్పుతోళ్ల మల్లేష్ (37)ను అరెస్ట్ చేసి కటకటాల్లోకి నెట్టారు. **అర్ధరాత్రి హై-డ్రామా..కళ్లెదుటే మిలిటరీ ఆర్మరీ దోపిడీ:** మహబూబ్‌నగర్ జిల్లా నాగర్‌కర్నూల్‌కు చెందిన ఉప్పుతోళ్ల మల్లేష్ 2010లో ఆర్మీలో చేరి 16 ఏళ్ల సేవ అనంతరం ఈ ఏడాది జూన్ 30న రిటైర్ అయ్యాడు. ముందస్తు విరమణపై తీవ్ర అసంతృప్తితో ఉన్న మల్లేష్, ఆర్మీ క్యాంప్‌లోని సెక్యూరిటీ వివరాలు తెలిసుండటంతో ఆగస్టు 30/31 అర్ధరాత్రి 11 గంటలకు బోల్లారం క్యాంప్‌లోని కోట్, మ్యాగజైన్ రూమ్‌లలోకి చొరబడి ఆయుధాలను ఎత్తుకెళ్లాడు. **స్వాధీనం చేసుకున్న అత్యంత ప్రమాదకర ఆయుధాల సంపత్తి:** పోలీసు స్పెషల్ టీమ్స్ నిందితుడి వద్ద నుండి భారీ ఎత్తున మిలిటరీ ఆయుధాలను స్వాధీనం చేసుకున్నాయి. అస్సాల్ట్,సర్వీస్ ఆయుధాలు: 4 ఏకే -203 రైఫిళ్లు (5 మేగజైన్లు),1 ఐఎన్ఎస్ఏఎస్ 5.56ఎంఎం రైఫిల్ (3 మేగజైన్లు),6 ఆటో 9ఎంఎం పిస్టళ్లు (12 మేగజైన్లు),1 సివిల్ 6.35 బోర్ పిస్టల్. నైట్ విజన్ పరికరాలు: 1 పాసివ్ నైట్ విజన్ బైనాక్యులర్. భారీగా లైవ్ అమ్యునిషన్: 1,156 రౌండ్ల 9ఎంఎం పిస్టల్ బుల్లెట్లు, 720 రౌండ్ల ఏకే-203 బుల్లెట్లు, ఐఎన్ఎస్ఏఎస్ సజీవ రౌండ్లు కలిపి మొత్తం 1,800 కంటే ఎక్కువ మందుగుండు సామాగ్రి. **డీజీపీ నేతృత్వంలో వ్యూహాత్మక వేట -ఛేజింగ్ ఆపరేషన్:** ఈ ఘటనపై బోల్లారం పోలీస్ స్టేషన్‌లో కేసు (సిఆర్. నెం.207/2026 యూ/ఎస్ 331 (4), 305 బిఎన్ఎస్) నమోదైన వెంటనే, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తిరుమలగిరి ఏసీపీ జి.రమేష్ కి విచారణ బాధ్యతలు అప్పగించారు. డీజీపీ ప్రత్యక్ష పర్యవేక్షణలో మల్కాజ్‌గిరి పోలీస్ జోన్,హైదరాబాద్ సిటీ టాస్క్ ఫోర్స్,ఎస్ఓటీ,తెలంగాణ స్టేట్ ఇంటెలిజెన్స్ విభాగాలు రంగంలోకి దిగి నిందితుడి జాడను కనిపెట్టాయి.పక్కా సమాచారంతో యాప్రాల్‌లోని కౌకూర్, నాగర్‌కర్నూల్‌లోని అచ్చంపేటలో నిందితుడి ఇళ్లపై దాడులు చేసి దాచి ఉంచిన ఆయుధాల నిల్వలను రికవరీ చేశారు. **స్పెషల్ టీమ్స్‌కు డీజీపీ సి.వి.ఆనంద్ ప్రశంసలు:** ఈ కేసుకు సంబంధించిన కేసు వివరాలను వెల్లడిస్తూ, డీజీపీ పోలీసు అధికారుల సమర్థతను, సమన్వయాన్ని ప్రశంసించారు.ఆర్మీ ఆర్మరీ నుంచి చోరీకి గురైన అత్యంత సున్నితమైన ఆయుధాలను ఏమాత్రం ఆలస్యం చేయకుండా పట్టుకోవడంపై ఏసీపీ జి.రమేష్, బోల్లారం పోలీసులు,టాస్క్ ఫోర్స్, ఎస్ఓటీ బృందాలకు అభినందనలు తెలిపారు.నిందితుడిని సెప్టెంబర్ 11న జుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు అధికారులు వెల్లడించారు.




# అటవీ శాఖ అమరవీరుల సేవలు చిరస్మరణీయం






**- రాష్ట్ర డీజీపీ సి.వి.ఆనంద్**

**- 23 మంది అటవీ సిబ్బంది ప్రాణత్యాగం అమోఘం**

**- అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది**

**- మంత్రి జూపల్లి కృష్ణారావు**

**- అటవీ భూముల ఆక్రమణలపై కలెక్టర్లు,ఎస్పీల సమన్వయం తప్పనిసరి**

**- ఆక్రమణలు,అక్రమ రవాణా అడ్డుకట్టకు అటవీ సిబ్బందికి ఆయుధాలు ఇవ్వాలి**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్11:** సహజ వనరులు,అటవీ సంపద వన్యప్రాణుల పరిరక్షణలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా త్యాగం చేసిన అటవీశాఖ సిబ్బంది సేవలు ఎప్పటికీ చిరస్మరణీయమని రాష్ట్ర డీజీపీ సి.వి.ఆనంద్ కొనియాడారు.సెప్టెంబర్ 11న నిర్వహించే అటవీ అమరవీరుల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని నెహ్రూ జూలాజికల్ పార్క్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా డీజీపీ సి.వి. ఆనంద్, పర్యాటక,ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరై అమరవీరుల స్మారకం వద్ద నివాళులర్పించారు. **అమరుల కుటుంబాలకు సంపూర్ణ అభయం: మంత్రి జూపల్లి** విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అటవీ సిబ్బంది కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. ఆయుధాల సరఫరా, అక్రమ కలప రవాణా, వేటగాళ్లను సమర్థవంతంగా అడ్డుకునేందుకు అటవీ సిబ్బందికి ఆయుధాలు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని, అవసరమైతే పీడీ యాక్ట్ ఉపయోగిస్తున్నామని తెలిపారు. గ్లోబల్ వార్మింగ్ సవాలు అడవుల నరికివేత వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందని, కవ్వాల్, అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లను పర్యాటకంగా తీర్చిదిద్దామని పేర్కొన్నారు. **ఖేజర్లీ త్యాగనిరతికి ప్రతీక ఈ రోజు: డీజీపీ** 1730లో రాజస్థాన్‌లోని ఖేజర్లీలో చెట్లను కాపాడేందుకు 363 మంది విష్ణోయి తెగ ప్రజలు ప్రాణాలర్పించిన చారిత్రక ఘటనను స్మరిస్తూ ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని డీజీపీ తెలిపారు. పాల్వంచలో ఇటీవల వన్యప్రాణుల ఉచ్చులో చిక్కుకుని ప్రాణాలు కోల్పోయిన ఎఫ్‌బీఓ బానోతు నవీన్ త్యాగాన్ని స్మరిస్తూ, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.తన తండ్రి 1953లో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్‌గా చేరి 35 ఏళ్ల పాటు సేవలు అందించారని, అటవీశాఖతో తనకు చిన్ననాటి నుంచే ప్రత్యేక అనుబంధం ఉందన్నారు.అటవీ భూముల ఆక్రమణలను అడ్డుకోవడానికి జిల్లా కలెక్టర్లు,ఎస్పీలు, అటవీ అధికారులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.అలాగే అటవీ సిబ్బందికి పోలీసు శాఖ తరఫున పూర్తి సహకారం, అవసరమైన ఆయుధ శిక్షణ అందిస్తామని హామీ ఇచ్చారు. **విధి నిర్వహణ అత్యంత ప్రమాదకరం: చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ వినయ్ కుమార్** అటవీ అధికారుల విధులు అత్యంత ప్రమాదకరమైనవని చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ వినయ్ కుమార్ పేర్కొన్నారు.రాత్రివేళల్లో అక్రమ రవాణాదారులు, స్మగ్లర్ల నుంచి సిబ్బందికి ప్రాణహాని ముప్పు ఎక్కువగా ఉంటుందని వివరించారు.ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు,పీసీసీఎఫ్ వినయ్ కుమార్,టీజీఎఫ్‌డీసీ వైస్ ఛైర్మన్ సునీత ఎం. భగవత్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల, కార్యదర్శి ప్రియాంక వర్గీస్, పలువురు ఉన్నతాధికారులు,అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.